# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

తెలుగు దినపత్రిక

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 86 మంగళవారం , ఏప్రిల్ 28 , 2026 , పేజీలు - 12 వెల : 1 /-


## బిఆర్ఎస్ పార్టీ

# ఆవిర్భావ దినోత్సవం







**నెల్లుట్ల :** గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ఉపేందర్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులుగా ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణను సాధించుకొని తెలంగాణను అభివృద్ధి పథంలో కేసీఆర్ గారి నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగింది మరియు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ కూడా ప్రజలను ఇబ్బంది పెడుతూ తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతూ ప్రజలను ఎంత ఇబ్బంది పెడుతున్నారు అని పింపులు ఇవ్వడం జరిగింది కావున ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారు రానున్నది మన ప్రభుత్వమే కేసీఆర్ ప్రభుత్వమే అని ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరిగింది బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం

ఈ కార్యక్రమంలో మాజి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జన్నుతుల సుధీర్ రెడ్డి గారు వార్డు సభ్యులు వంగ సతీష్,గోరిగె సాయిలు, తాండ్ర యాకుబ్,సీనియర్ నాయకులు నల్ల లక్ష్మయ్య ,నల్ల మైసయ్య ,కోయడ భాస్కర్, ఎడ్ల సుధాకర్,నరగోని లింగమూర్తి, పెరబోయిన మల్లయ్య,మరబోయిన కోమరయ్య,ఎం డి రియాజ్, బొట్ల రవి,నల్ల సుధీర్, చిటురి అమృత్,ఎలబోయిన అనిల్,నల్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామంలోని బెల్ షాపులు మరియు వైన్ షాపులను తొలగించాలని ఆదర్శ గ్రామపంచాయతీ గా నిలపాలని కలెక్టర్ కి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన గ్రీన్ నెల్లుట్ల ప్రతినిధులు

**నెల్లుట్ల :** నెల్లుట్ల గ్రామంలో ప్రధాన రహదారి పైన ఏర్పాటుచేసిన వైన్ షాప్ వల్ల ఎన్నో



ఆక్సిడెంట్ జరుగుతూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు అని .మరియూ రోడ్ పై వాహనాలు నిలపడం వల్ల ఎంతో అంతరాయం కలుగుతుందని తెలియజేయడం జరిగింది అంతే కాకుండా నెల్లుట్ల గ్రామంలోని బెల్ షాప్ లన్ని తొలగించాలని ఎందుకంటే మద్యం మత్తుకు యువత బానిసలు అవుతున్నారని కాబట్టి గ్రామలో బెల్ట్ షాపులను తొలగించాలని తెలియజేయడం జరిగింది దాని గాను కలెక్టర్ గారు స్పందిస్తూ గ్రామ పాలకవర్గం మొత్తం గ్రామసభ తీర్మానం చేసి బెల్ట్ షాపులను మరియు మద్యం షాపులను తొలగించాలని తీర్మానం చేయాలని సూచనలు చేయడం జరిగింది సానుకూలంగా స్పందిస్తూ కలెక్టర్ గారు వెంటనే దానిపైన తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది లేనియెడల గ్రీన్ నెల్లుట్ల ఆధ్వర్యంలో మరింత ఉద్రిక్తం చేస్తామని యువత మరియు మహిళా సంఘాలతో గ్రామము మొత్తం మమేకమై ముందుకు తీసుకపోతామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రీన్ నెల్లుట్ల వ్యవస్థాపకులు నల్ల రాహుల్, బొట్ల రవి, కొయ్యడ యాకుబ్, నల్ల సుదీర్, కట్టగల కరుణాకర్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం

# ప్రమాణ స్వీకారం

**- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 27 :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామంగా ఇద్దరు ప్రముఖులు ఎమ్మెల్సీలుగా (సోమవారం) ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొఫెసర్ కోదండరాం, మహ్మద్ అజారుద్దీన్ శాసనమండలి సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై అభినందనలు తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు.మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా: మంత్రి అజారుద్దీన్ తాను కెప్టెన్ కాదని.. తమ కెప్టెన్ రేవంత్‌రెడ్డి అని మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో క్లీన్‌బౌల్డ్ ఉండదని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో చూస్తూ, ఆడుకుంటూ వెళ్లాలని అన్నారు. తనకు పొలిటికల్ ఫ్యాన్స్ కంటే.. క్రికెట్ ఫ్యాన్స్ ఎక్కువ అని తెలిపారు. పొలిటికల్ ఫ్యాన్స్‌ను కూడా తాను పెంచుకుంటానని తెలిపారు. తనకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పెద్దలు తన కోసం చాలా చేశారని ప్రస్తావించారు. ప్రజల కోసం ఇంకా కష్టపడి పని చేస్తానని స్పష్టం చేశారు. మైనార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీల కోసం చాలా సహాయం చేశారని తెలిపారు. ప్రత్యర్థి పార్టీలు ఏమైనా మాట్లాడటం సహజమని పేర్కొన్నారు.నాకు మంత్రి పదవిపై ఆశ లేదు: కోదండరాంతనకు మంత్రి పదవిపై ఆశ లేదని ఎమ్మెల్సీ కోదండరాం వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు.


## విద్యార్థులు ఒత్తిడిని జయించాలి



**విశాఖ:** పనిపై దృష్టిపెడితే ఒత్తిడి అధిగమించే అవకాశం ఉంటుందని క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అన్నారు. నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం వల్లే తాను ఒత్తిడిని అధిగమించి క్రికెట్‌లో రాణించగలిగినట్లు చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలకు సచిన్ టెండూల్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. తనకెంతో ప్రత్యేకమైనదని సచిన్ అన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టిపెడితేనే ఒత్తిడి తగ్గుతుందని సూచించారు. తాను నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం వల్లే క్రికెట్‌లో అద్భుతాలు చేసినట్లు పేర్కొన్నారు. ఒత్తిడిని జయించడం మాములు విషయం కాదని.. చేసే పనిపై దృష్టిపెడితే అది సాధ్యమవుతుందని తెలిపారు. తన తండ్రి సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చారని, ఆయనకు చదువంటే ఎంతో ఇష్టమని సచిన్ చెప్పుకొచ్చారు.

## విద్యుత్ కొనుగోలు ఛార్జీలు


# తగ్గించేందుకు చర్యలు



**అమరావతి, ఏప్రిల్ 27:** విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళి కలు సిద్ధం చేస్తోంది. యూనిట్ ధరను రూ.4. 60కు తగ్గించేలా కసరత్తు చేస్తోంది. సోమవా రం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన విద్యుత్ శాఖపై సమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్రంలో రెన్యూవ బుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈవీ వాహనాల వినియోగంపై ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. ఇంధన రంగంలో పరిశోధనకు ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథకాల అమలులో లక్ష్యాలు చేరుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ వినియోగదారులకు, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంఓయూలు కుదుర్చుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.పీఎం కుసుమ్ సహా సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇప్పటికే కుదుర్చుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లోపు కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని వారికి ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలతోపాటు ప్రజల్లో విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని.. అందుకోసం విద్యుత్ పొదుపు ఉపకరణాల వినియోగాన్ని ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో

# ఇదో గొప్ప రోజు



**న్యూ ఢిల్లీ :**భారత్, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్-న్యూ జిలాండ్ సంబంధాల్లో ఇదో గొప్ప రోజు అని, ఇది ఇరుదేశాల అభివృద్ధిని మరింత వేగ వం తం చేస్తుందని అన్నారు.“భారత్-న్యూజి లాండ్ భాగస్వామ్యంలో ఈ రోజు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మన రెండు దేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది. ఇది మన మధ్య ఉన్న నమ్మకాన్ని, ఉమ్మడి విలువలను, ఆశ యాలను ప్రతిబింబిస్తోంది. ఈ ఒప్పందం వల్ల మన రైతులు, యువత, మహిళలు, ఎంఎస్ఎంఈలు, చేతివృత్తుల వారు, స్టార్టప్‌లు, విద్యార్థులు, ఆవిష్కర్తలకు ఎంతో మేలు చేకూరుతుంది. ఇది అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుంది. సరికొత్త అవకాశాలను సృష్టిస్తుంది. వివిధ రంగాల్లో మన సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తుంది. న్యూజిలాండ్ పెట్టనున్న 20 బిలియన్ డాలర్ల (రూ.1.6 లక్షల కోట్లు) పెట్టుబడితో మన వ్యవసాయం, తయారీ, టెక్నాలజీ రంగాలకు మేలు జరుగుతుంది. ఇది ఇరుదేశాలకు మరింత సుసంపన్నమైన, చైతన్యవంతమైన భవిష్యత్‌కు మార్గాన్ని సుగమం చేస్తుంది” అని పేర్కొన్నారు.

## అంబర్‌పేట్ అగ్నిప్రమాదంలో అదుపులోకి వచ్చిన మంటలు




**హైదరాబాద్, ఏప్రిల్ 27:** నగరంలోని అంబర్‌పేట్ చౌరస్తాలో మహీంద్రా సర్వీసింగ్ సెంటర్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో మంటలు అదుపులోకి వచ్చాయని సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య వెల్లడించారు. ఇంకా పొగ క్లియర్ కావాల్సి ఉందన్నారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారని వివరించారు. మొత్తం నాలుగు అగ్నిమాపక శకటాలతో ఈ మంటల ను అదుపులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో రెనాల్ట్ సర్వీసింగ్ సెంటర్లోని పరికరాలన్నీ కాలి బూడిదయ్యాయని తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదన్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఈ అగ్ని ప్రమాదంలో సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా ఉందా? అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నామని అడిషనల్ డీసీపీ నరసయ్య తెలిపారు. అగ్నిప్రమాదం కారణంగా.. ఈ సర్వీసింగ్ సెంటర్ వెనుక వైపు నివసిస్తున్న ప్రజలను మరో ప్రాంతానికి తరలించామన్నారు. వేసవికాలం అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉందన్నారు. దీంతో ఇల్లు, కార్యాలయంలోని కరెంట్ వైరింగ్ తరచూ తనిఖీ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు అడిషనల్ డీసీపీ నరసయ్య సూచించారు

## తెలంగాణను కాపాడుకునేందుకు మరోసారి


# తెగించి కొట్లాడుదాం




**హైదరాబాద్ :**మొన్న ఉద్యమ పార్టీగా.. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కీర్తి మనది.! నిన్న అధికార పార్టీగా.. పదేళ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి పథాన నడిపించిన ఘనత మనది..!! నేడు ప్రధాన ప్రతిపక్ష పార్టీగా.. కోట్లాది ప్రజల పక్షాన దగాకోరు సర్కారు పైసమర శంఖం పూరించి తెలంగాణ గొంతుకగా నిలిచిన చరిత మన ది..!! అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ప్రజలతో విడదీయలేని పేగు బంధానికి ప్రతీక.. తెలంగాణ స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక..” మన గులాబీ జెండా ” అని కేటీఆర్ అన్నారు. 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తమ శక్తినంతా ధారపోసి నిస్వార్థంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ సారథ్యంలో ఈ రెండున్నర దశాబ్దాల ప్రయాణంలోని ప్రతి పేజీ చారిత్రాత్మకం.. ప్రతి పోరాటం ప్రతిష్టాత్మకం..ప్రతి మలుపు ఓ చెరగని సంతకం అని అన్నారు. ఎన్నెన్నో త్యాగాలు, బలిదానాల పునాదుల మీద సాధించిన తెలంగాణ, కాంగ్రెస్ కబంధహస్తాల్లో విధ్వంసం అవుతున్న వేళ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన.. మరో ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు. తెలంగాణను కాపాడుకునేం దుకు మరోసారి తెగించి కొట్లాడుదామని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం.. మనమంతా పునరంకితం అవుదామని అన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-దేవరుప్పుల మండల కేంద్రంలోని వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**







**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 27 జనగాం:** బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూముందుగా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు జరిగిన ప్రస్థానం లో అనేక ఒడుదుడుకులు ఎదురైనా తెలంగాణ సాధన లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన ఈ ఉద్యమం శక్తివంతమైన పార్టీ నేడు రాజకీయ శక్తిగా మారిందని వివరించారు. తెలంగాణ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,బబ్బూరి శ్రీకాంత్ గౌడ్బిఆర్ఎస్ పార్టీ, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన బస్ స్టాండ్ ను ప్రారంభించిన: మాజీ మంత్రి ఎర్రబెల్లి..



**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 27 జనగామ:** పాలకుర్తి మండలం, లక్ష్మీనారాయణపురం గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ పొడిశె అశోక్ తన తల్లి పేరు మీద నూతన బస్టాండ్ ను నిర్మించగా నేడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బస్టాండ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరు నాయకులు తమ స్వార్థం కోసమే పని చేస్తున్నారే తప్ప సమాజం కోసం చేయడం లేదని,సమాజంలో మంచి పేరు చిరస్థాయిగా ఉండాలంటే ప్రజాసేవ చేసి ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని,లక్ష్మీనారాయణపురం గ్రామంలో ప్రజలు బస్ స్టాండ్ లేక ఎండలో, వానలో నిలబడుతు ప్రయాణాలు చేసే వారని,అది చూసిన గ్రామ ఉప సర్పంచ్ పొడిశె అశోక్ తన తల్లి పొడిశె సోమ నర్సమ్మ పేరు మీద బస్ స్టాండ్ నిర్మించి ప్రయాణికులకు నీడను కల్పించారని,ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవాలని,ఈ బస్ స్టాండ్ ఏర్పాటు వాళ్ల ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగు పడుతాయని,విద్యార్థులకు టౌన్ కి వెళ్ళే ప్రయాణికులకు ఉపయోగకరం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.?

# బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి

**-ప్రతి ఇంటింటికీ సురక్షిత తాగు నీరు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది**
**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**







**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి** బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని 16వ వార్డులో తాగు నీటి కోసం బోరు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటింటికీ సురక్షిత తాగు నీరు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పాలన కోసమే ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# బారులు తీరిన పెట్రోల్ వాహనదారులు.

**- పెట్రోల్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.**



**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 27:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో పెట్రోల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి,వివరాల్లోకి వెళితే పాలకుర్తి మండలంలో పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని బంకుల్లో పెట్రోలు అయిపోవడంతో పెట్రోలు ఉన్న సోమేశ్వర పెట్రోల్ బంకుకు జనాలు బారులు తీరారు. వీరిని అదుపు చేయలేక పెట్రోల్ బంకు యజమాన్యం పెట్రోలు పోయలేక తాత్కాలికంగా మూసివేశారు.

# బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ... చంద్రధనలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన** తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ (మొ. సుధాకర్), ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామీణాభివృద్ధి సాధ్యమైందని, ప్రజల మన్ననలు పొందిందని పేర్కొన్నారు. పార్టీ స్థాపన లక్ష్యాలను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ పార్టీ అధ్యక్షుడు మొక్తల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. మాజీ సర్పంచులు బేగరీ రాములు, గంజి శ్రీనివాసులు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుతో తెలంగాణలో అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఓర్సు అంకుష్ (రాజు), వడ్డే బాల్‌రాజ్, బేగరి అలివేలు చెన్నయ్యతో పాటు పార్టీ సీనియర్ నాయకులు కటికేల మల్లేష్ యాదవ్, కటికేల శేఖర్ యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, నిదురం అశోక్ యాదవ్, వనం నర్సింహా, మారేమోని శ్రీను, ఆవుల బాలకిష్టయ్య, సొల్లు మల్లేష్, నిదురం కొమురయ్య, రాఘవచారి, కటికేల రాజు, శ్రీరామ్ బాను, నిదురం శివకుమార్, పురుషోత్తం, పాలాది నవీన్, బంగారిగాళ్ల జంగయ్య, శేఖర్, బైండ్ల కృష్ణ, కటికేల శ్రీను, సొల్లు మల్లయ్య, బజార్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో నాయకులు పార్టీ అభివృద్ధి, గ్రామ పురోగతికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు కూడా భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన భారతీయ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.**



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య** దేవరకొండ నియోజకవర్గంలోని 16వ వార్డులో ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ గులాబీ జెండాను ఆవిష్కరించారుఈ కార్యక్రమానికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు శ్రీ రమావత్ రవీందర్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. పార్టీ నాయకులు, 16వ వార్డు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వార్డు నాయకులు శ్రీ కేతావత్ రూప్లా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు విజయవంతమయ్యాయి. కార్యక్రమంలో భాగంగా గులాబీ రంగు కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు కండువాలు ధరించిన నాయకులు, కార్యకర్తలు జై తెలంగాణ, జై బి ఆర్ ఎస్ నినాదాలతో హోరెత్తించారు.రవీంద్ర కుమార్ మాట్లాడుతూబి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిన పార్టీ. కేసీఆర్ గారి నాయకత్వంలో సాధించిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిస్తున్నాం."రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆవిర్భావ వేడుకల్లో భాగంగా దేవరకొండలో జరిగిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.అని కౌన్సిలర్ రుప్లానాయక్ అన్నారు

# గులాబీ జెండా ఆవిష్కరణ ఘనంగా... ఉత్సాహభరితంగా బీఆర్ఎస్ శ్రేణులు



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన ప్రజాపాలనకు నాందిమహేశ్వరం:** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి గులాబీ జోష్ అలుముకుంది. మహేశ్వరం నియోజకవర్గంలో గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మాజీ సర్పంచ్ సాలివిరా నాయక్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జెండా ఆవిష్కరణ సందర్భంగా ప్రాంతం అంతా నినాదాలతో మార్మోగిపోయింది. "జై తెలంగాణ... జై బీఆర్ఎస్" అంటూ కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కార్యక్రమానికి ప్రత్యేక వాతావరణాన్ని సృష్టించారు. యువత, మహిళలు, వృద్ధులు సమానంగా పాల్గొని గులాబీ జెండాకు తమ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సాలివిరా నాయక్ మాట్లాడుతూ... మహేశ్వరం భవిష్యత్తు ప్రజాపాలన గులాబీ పథంలోనే ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, గ్రామీణాభివృద్ధి నుంచి సంక్షేమ పథకాల వరకూ ప్రతి రంగంలో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేర్చుతూ, గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఐక్యంగా కృషి చేస్తే రాబోయే ఎన్నికల్లో మరింత ఘన విజయాలు సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘన విజయంతో ముగిసింది.

# బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
చందంపేట మండలంలోని మూర్పునంతల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి (నాభిశీల ) విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఆ గ్రామ దేవతల ఆశీస్సులు మూర్పునంతల గ్రామ ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాల తో,సుఖసంతోషాలతో,పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ నాయకులు, ముఖ్య నాయకలు తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**- ది టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**







**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 27 పాలకుర్తి:**
జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం సమయంలో పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకురాలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ జనగణనకు శ్రీకారం... ప్రజాపాలనలో కొత్త దిశగా తెలంగాణ అడుగు

**-- బంజారా భారత్ రాష్ట్ర చైర్మన్ డా. జగన్ నాయక్ విస్లావత్ ప్రశంసలు**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలనకు మరింత బలం చేకూర్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రతిష్ఠాత్మక జనగణన--2027లో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) ప్రక్రియను ప్రారంభిస్తూ డిజిటల్ యుగానికి అనుగుణంగా ప్రజాపాలనను కొత్త దశలోకి తీసుకెళ్లింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం విశేషంగా నిలిచింది.యువత, గిరిజన సోదరులు, విద్యార్థులు సహా ప్రతి వర్గానికి చెందిన ప్రజలు ఆన్లైన్‌లో నమోదు చేసుకుని ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే విధంగా వ్యవస్థను రూపొందించడం ద్వారా వేగవంతమైన, ఖచ్చితమైన డేటా సేకరణకు ప్రభుత్వం మార్గం సుగమం చేసింది.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరూ ఈ డిజిటల్ గణనలో పాల్గొనాలని అధికార యంత్రాంగం కోరుతోంది. సాంకేతికత వినియోగంతో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి పరిపాలనలో పారదర్శకతను మరింత బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా స్పష్టమవుతోంది.ఈ సందర్భంగా బంజారా భారత్ రాష్ట్ర చైర్మన్ డా. జగన్ నాయక్ విస్లావత్ మాట్లాడుతూ... తెలంగాణలో కులగణన వంటి కీలక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసే దృఢసంకల్పం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే సాధ్యమని ప్రశంసించారు. సమగ్ర డేటా సేకరణ ద్వారా సామాజిక న్యాయం మరింత బలపడుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లక్ష్యిత వర్గాలకు సమర్థంగా చేరతాయని ఆయన అభిప్రాయపడ్డారు."ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి సెన్సస్ వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన పూర్తి చేయాలి. ఇది కేవలం గణాంక ప్రక్రియ మాత్రమే కాదు... భవిష్యత్ అభివృద్ధి విధానాలకు బలమైన పునాది" అని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ డిజిటల్ ముందడుగు దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల చురుకైన భాగస్వామ్యంతో జనగణనను విజయవంతం చేసి, అభివృద్ధి ప్రణాళికలకు స్పష్టమైన దిశను నిర్దేశించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి..

**--చీమర్ల శ్రీనివాసరెడ్డి**



**తెలకపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** మండల కేంద్రంలో నెహ్రూ చౌరస్తా దగ్గర గోమాత ఆరాధ్య ఉద్యమ సంతకాల సేకరణ కార్యక్రమం చీమర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవులకు పూజలు నిర్వహించి, తెలకపల్లి మండల ప్రజల నుండి స్వచ్ఛందంగా గోవులను రక్షించుటకై సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న భూమాత ఆరోగ్యంగా ఉండాలన్న గోమాతను కాపాడాలి. ఈ సమాజానికి ఈ రెండు అత్యంత ప్రాముఖ్యమైన భూమి ఆ భూమిని కాపాడే గోమాత,గోమాత పాలధార ఔషధంతో సమానం గోమాత గోమయం గోమూత్రంతో వ్యవసాయము. చాలా ప్రసిద్ధి చెందింది. అందుకే గోమాతకోసం జాతీయ మాతగా రాష్ట్రీయ మాతగ సకల దేవతా స్వరూపిణి రాష్ట్ర కేంద్ర గవర్నమెంట్ గుర్తించి గోవును హత్యలకు గురికాకుండా రక్షణ చట్టాల ఏర్పాటు చేసి ఈ సమాజ ప్రజలకు మేలు జరిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని మా చిన్న వినతి పత్రమే ఓ ఆరాధన ఉద్యమము. తెలకపల్లి మండలం కూడా మేము. ఎమ్మార్వో కి వారి ద్వారా కలెక్టర్ సీఎంకు గవర్నర్ కి,ప్రధానమంత్రి కి. మా వినతి పత్రాలు అందజేయడం జరిగింది.తెలకపల్లి మండల గో ప్రేమికులు రైతులు మరియు అందరి సమక్షంలో అందజేయడం జరిగింది ... జై గోమాత గోవులను కాపాడుకునే బాధ్యత ఈ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. గోమాతను పెంచడం వల్ల వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని, తద్వారా రైతులు ఆర్థికవంతులుగా ఎదుగుతారని తెలియజేశారు, ప్రస్తుతం దేశంలో గోవులను వధిస్తున్నారని,వాటిని అరికట్టాలంటే గోమాతని జాతీయ జంతువుగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.. అనంతరం తెలకపల్లి తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు..

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా... మానవత్వం చాటిన గోలి శ్రీనివాస్ రెడ్డి




**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం కోల్పోయిన బాధను తట్టుకోలేక మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి అండగా నిలుస్తానని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం చారగొండ మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన కందుకూరి మధు మృతి వార్త తెలుసుకున్న ఆయన, వెంటనే స్పందించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రతినిధుల చేత రూ.10,000 ఆర్థిక సహాయం మృతుని కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మానవత్వాన్ని చాటుతూ బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... కష్టకాలంలో పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, మృతుని కుటుంబానికి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందిస్తామని భరోసా కల్పించారు. పిల్లల విద్యాభ్యాసం కోసం కూడా భవిష్యత్తులో అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీఎస్ఆర్ యువసేన నాయకులు ముత్యాల రమేష్, జిల్లెల్ల వార్డు సభ్యులు ముత్యాల నరేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ, గ్రామ అధ్యక్షుడు శ్రీను, ఉపాధ్యక్షులు రామస్వామి, మాజీ సర్పంచ్ అప్పల సత్తయ్య గౌడ్, బాలస్వామి గౌడ్, మల్లేష్, శ్రీను, వెంకయ్య, రవి కుమార్, రాకేష్, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్న ఈ సమయంలో గోలి శ్రీనివాస్ రెడ్డి చేసిన సహాయం స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పుతూ నాయకులు చూపిన మానవత్వానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొండమల్లేపల్లి ఎస్వీఆర్ హైస్కూల్ గుర్తింపు రద్దు:

**- మండల విద్యాధికారి, అడ్మిషన్లు చే**

**- యవద్దని ఎంఈవో తల్లిదండ్రులకు హెచ్చరిక**



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**
కొండమల్లేపల్లి మండలంలోని స్థానిక వేంకటేశ్వర కాలేజీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీఆర్ (సర్వేపల్లి రాధాకృష్ణ) హైస్కూల్ గుర్తింపును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని మండల విద్యాధికారి (ఎంఈవో) అధికారిక పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు.హైకోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వుల కాపీ తనకు అందినట్లు ఎంఈవో పేర్కొన్నారు. దీని ప్రకారం,ఎస్వీఆర్ హైస్కూల్‌లో విద్యార్థులను చేర్పించడానికి అర్హత లేదని స్పష్టం చేశారు.మండలంలోని తల్లిదండ్రులు గుర్తింపు లేని ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించవద్దని ఎంఈవో కోరారు. గుర్తింపు లేని పాఠశాలలో చేర్పిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే విద్యాపరమైన సమస్యలకు, నష్టాలకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.
ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో మాత్రమే అడ్మిషన్లు చేయాలని మండల విద్యాశాఖ అధికారి విజ్ఞప్తి చేశారు.

# గులాబీ జెండా ఆవిష్కరణ ఘనంగా... బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గులాబీ జెండా మరోసారి ఎగసి పడింది. బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూపల్లి గ్రామంలో గులాబీ జెండాను దేరంగు శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామం అంతా గులాబీ వర్ణంతో కళకళలాడగా, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గులాబీ జెండా చరిత్రాత్మకమని కొనియాడారు. ఈ జెండా కేవలం పార్టీ గుర్తు మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, ఆశయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన శక్తి ఇదేనని స్పష్టం చేశారు.అలాగే గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో బీఆర్ఎస్ పార్టీ పాత్ర విశేషమని తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఐక్యంగా కృషి చేస్తే రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష జగపతి, ఉప సర్పంచ్ రియాజ్, పార్టీ నాయకులు తిరుప తయ్య, బిక్షపతి, రామస్వామి, నిరంజ న్, వెంకయ్య, నజీర్, గెల్వయ్య, రవి, భాస్కర్, జమీర్, ఛత్రపతి, యువ నాయకులు మల్లేష్ ముదిరాజ్, భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు ఎండీ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనడం గులాబీ దళానికి మరింత బలం చేకూర్చింది.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం... మైలార్ బై తండాలో గృహప్రవేశం, ఆధార్ కేంద్రం ప్రారంభం ఘనంగా

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**

గ్రామీణాభివృద్ధికి నూతన ఊపిరి పోసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామాల్లో వేగం పుంజుకుంటున్నాయి. గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని మైలార్ బై తండాలో మునావత్ సువాలి ఇంటి గృహప్రవేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ ఈ ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మార్చి 6 నుంచి 99 రోజుల పాటు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న పథకాలు ప్రతి ఇంటికీ చేరాలనే లక్ష్యంతో యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. "ఇంద్రమ్మ ఇల్లు లేని ఊరు ఉండకూడదు" అన్న సీఎం సందేశాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని



అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ సేవలు, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, ఇంద్రమ్మ ఇళ్లు, మహిళా సాధికారిత వంటి పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే గ్రామంలో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలకు సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం కలిసివచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ సభ్యులు ఎం. రవి, ఎం. మోహన్, ఎం. శ్రీనివాస్, ఎం. ధర్మ, ఎం. దేవా, ఎం. రమేష్, గ్రామ సెక్రటరీ నవీన్ యాదవ్, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజల నుంచి మంచి స్పందన వ్యక్తమవుతోంది.

# కమ్మారెడ్డిపల్లిలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- తెలంగాణ పునః నిర్మాణం కోసమే పుట్టిన పార్టీ BRS పార్టీ..తెలంగాణ ప్రజల ఏకైక గొంతు మన దీ=హా పార్టీ ..**

**తెలకపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కమ్మారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు, మరియు మాజీ సర్పంచ్ కార్యకర్తలఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అలాగే తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచ పటంలో నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు, 26సంవత్సరాల పార్టీ ప్రస్థానంలో ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ పునః నిర్మాణం కోసమే బి. అర్. యస్ పనిచేసిందని కె.సి.అర్ నాయకత్వములో వ్యవసాయ, పారిశ్రామిక, ఐ.టి రంగాలలో అద్భుతమైన ప్రగతి సాధించిందని అన్నారు. వ్యవసాయ రంగంలో 2కోట్ల 50లక్షల మంది ఉపాధి పొందారని, ఐ .టి రంగాలలో 6లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించాయని, 24గంటల కరెంటు వల్ల పారిశ్రామిక ప్రగతి సాధించిందని అన్నారు. ఇంటింటికి మంచి నీళ్ళు, రైతు బంధు, రైతు ఋణ మాఫీ, రైతుభీమ, కళ్యాణ లక్ష్మి, కె.సి.అర్







కిట్టు, బతుకమ్మ చీరలు, రంజాన్ కానుక, వంటి వినూత్న పథకాలతో సంక్షేమ పథకాలలో చరిత్ర సృష్టించారని అన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు, రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు స్థాపించి 2లక్షల ఉద్యోగాలు కల్పించారని అన్నారు, అభివృద్ధితో దూసుకుపోతున్న కె.సి.అర్ ని నిలువరించేందుకు కాంగ్రెస్, బి.జె.పి వంటి కుహనా రాజకీయ పార్టీలు కుట్రలు, కుతంత్రాలను పన్ని దుష్ప్రచారం చేసి ప్రజలకు తీరని ద్రోహం చేశాయని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుల్తాన్, విష్ణువర్ధన్ రావు, నజీర్ రాజశేఖర్, భరత్, ఆంజనేయులు, నారాయణ, రామకృష్ణ, రమేష్, వినయ్, రాజు, భాస్కర్, సుధాకర్, చీర్ల మల్లయ్య, బంగారయ్య, శివ, మల్లయ్య, తిరుపతయ్య, ఆవుల శివ కుమార్ తదితరులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వికలాంగులకు సర్టిఫికెట్ జారీలో జాప్యం లేదు,మెరుగైన తీరులో వికలాంగులకు సదుపాయాలు అందుతుంది...



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** వికలాంగుల పరిరక్షణ సమితి నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు,వారి ఆధ్వర్యంలో సోమవారం రోజు సమావేశం నిర్వహించడం జరిగింది . నాగర్ కర్నూల్ జిల్లాలోని వికలాంగులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ఉమ్మడి జిల్లా యందు ఈ జిల్లా అధికారుల సేవలు మెరుగ్గా ఉన్నాయని తీర్మానించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో సదరం అధికారుల తీరు సర్టిఫికెట్లు జారీ చేయడంలో అధికారుల వైఖరి మెరుగ్గా ఉన్నదని వికలాంగులకు సేవలు స్పష్టంగా మంచిగా జరుగుతున్నాయని తీర్మానించారు. శిబిరానికి వచ్చిన వారికి కుర్చీలు,నీటి వసతి కల్పించారని అన్నారు. కొంత మంది నాయకులుగా చలామణి కావడం కోసం సంఘానికి వికలాంగులకు చేటుఅని అన్నారు. నాయకునిగా పత్రిక ప్రకటన ఇచ్చిన వ్యక్తి తీరు మారలి అన్నారు. ఈసమావేశం లో వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు నారాయణ,శ్రీశైలం,సభ్యులు మంతటి కృష్ణయ్య,సేరి కాశన్న, వడ్డేమాన్ రాజు,వెలుగొండ శంకర్,పరశురాములు,మంతటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి కల ఇంటి నిర్మాణం భూమి పూజ కొరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ కోర్ర సాయిరాం నాయక్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**

దేవరకొండ పట్టణం కొర్ర తండ గ్రామపంచాయతీలో కోర్ర చందర్ నాయక్ ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది చేయడం అనంతరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ మాట్లాడుతూ.. యువకులు వాళ్ల సొంత కాల మీద నిలబడి ఇల్లు నిర్మించుకుంటున్నందుకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ మరియు గ్రామ పెద్దలు కోర్ర సాయిరాం నాయక్ చేతుల మీదుగా భూమి పూజ కొబ్బరికాయలు కొట్టి మట్టి



తీసి పనులు ప్రారంభించారు ముఖ్యఅతిథిగా వారు వచ్చినందుకు ధన్యవాదాలు అభినందలు తెలియజేశారు వారికి సపోర్టు సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని అన్నారు ఇల్లు నిర్మాణం కోసం కావాల్సినంత భూమి ఊరి పెద్దలతో చర్చించి ఇల్లు నిర్మాణం కొరకు భూమి ఇప్పించడం జరిగింది అన్ని చందు నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో కొర్ర సేవు నాయక్ నేనావత్ దేవ్ సింగ్ నాయక్ కోర్ర రమేష్ నాయక్ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు

# 16వ వార్డులో నూతన బోరుబావి ప్రారంభం -- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ రూప్లా నాయక్




**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**

దేవరకొండ మండలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు 16వ వార్డు కౌన్సిలర్ శ్రీ కేతావత్ రూప్లా నాయక్. వార్డు ప్రజల దాహార్తి తీర్చేందుకు రామ్ నగర్ కాలనీలో కొత్త బోరుబావి పనులను ప్రారంభించారు. 16వ వార్డు రామ్ నగర్ కాలనీలోని రిటైర్డ్ ఆఫీసు పక్కన నేడు నూతన మంచినీటి బోరుబావి పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. వార్డ్ కౌన్సిలర్ కేతావత్ రూప్లా నాయక్ గారు స్థానిక బి ఎస్ ఎస్ నాయకులు, కాలనీవాసుల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలనీవాసులకు ఇచ్చిన మాట ప్రకారం, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ఈ బోరుబావిని మంజూరు చేయించినట్లు కౌన్సిలర్ తెలిపారు. వార్డు అభివృద్ధికి తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని, మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న కౌన్సిలర్ రూప్లా నాయక్ చొరవను స్థానికులు అభినందిస్తున్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అచ్చంపేట:భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్టు జలగం సురేందర్:** లింగాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసిఆర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు లింగాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య,మండల అధ్యక్షులు రానోజీ,పట్టణ అధ్యక్షులు ఎల్లేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను





ఆవిష్కరించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం కేవలం ఉద్యమ సారథి కేసీఆర్ వల్లే నెరవేరిందని కొనియాడారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం కృషిచేసి తెలంగాణ రాష్ట్రం సాధించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 10 ఏండ్ల పాటు అభివృద్ధితో తెలంగాణ ముందుకెళ్లిందనీ, కేసిఆర్ ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ సర్కార్ ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టిందనీ,ప్రజల హృదయాలలో బిఆర్ఎస్ నిలిచిపోయిందని వారు పేర్కొన్నారు. ఉద్యమం నుండి పుట్టిన బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, తెలంగాణ ప్రజలే పార్టీ భవిష్యత్ అనీ నాయకులు కొనియాడారు. బిఆర్ఎస్ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ,భవిష్యత్ లో మరింత శక్తివంతంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో లింగాల గ్రామ ఉపసర్పంచ్ వీరస్వామి,బిఆర్ఎస్ నాయకులు హనుమంతు,అజీమ్, యూత్ అధ్యక్షులు అశోక్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీను,నాగరాజు, పోల శ్రీను, కంప శ్రీను,కంప అంజి,చెన్న శ్రీను, కొత్త రామ కృష్ణ,సమీర్,శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువు వరులను ఆశీర్వదించినబి ఆర్ ఆర్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య** చందంపేట మండలం లోని పోలేపల్లి గ్రామంలోని బిల్డింగ్ తండా కి చెందిన రమావత్ భామిని- బిచ్య నాయక్ ల కుమారుడురమావత్ అజయ్ ( కొండా)-అనూష ల వివాహవేడుకల్లోభాగం గాదేవరకొండ పట్టణం లోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దీ=హా రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ .ఆయన వెంట రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు టి వి యన్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్ , కేతావత్ శంకర్ నాయక్ , కేతావత్ హరిలాల్ నాయక్ రమావత్ మోహన్ కృష్ణ , కౌన్సిలర్లు వీరమోని అంజి గౌడ్, కేతావత్ రూప్లా నాయక్, పులిజాల జానీ, పొట్ట మధు , ముదిగొండ హరిదాస్ , నాగార్జున నాయక్ , అంజి , లోకేష్ , తదితరులు ఉన్నారు

# పెద్దవూరలో ఉద్రిక్తత మైక్రో ఫైనాన్స్ వేధింపులతో యువకుడి మృతి


**పెద్దవూర భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**

నల్లగొండ జిల్లా,పెద్దవూర మండల కేంద్రంలో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్దఎత్తు ఆందోళనకు దిగారు. పెద్దవూర మండలం పాల్తీ తండాకు చెందిన రమేష్ గుండెపోటుతో మృతి చెందాడు. అయితే మృతుడు మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులకు గురయ్యాడని, అప్పుల ఒత్తిడి వల్లే గుండెపోటు వచ్చిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పాల్తీ తండాకు చెందిన రమేష్ మృతి మైక్రో ఫైనాన్స్ వేధింపుల వల్లే మరణించాడని కుటుంబ సభ్యుల ఆవేదనన్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో ధర్నా ఇటీవల జిల్లాలో మైక్రో ఫైనాన్స్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందిబాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, మైక్రో ఫైనాన్స్ సంస్థల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.



## పాన్ షాప్ లు, కిరాణా, మరియు టీ షాపులను డ్రగ్స్ మరియు నిషేధిత టొబాకో సర్చ్








**అచ్చంపేట : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ సురేందర్ :** సోమవారం సాయంత్రం అచ్చంపేటలోని పాన్ షాప్ లు, కిరాణా, మరియు టీ షాపులను డ్రగ్స్ మరియు నిషేధిత టొబాకో సర్చ్ లో భాగంగా పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ మరియు బృందం, అచ్చంపేట ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ వారి బృందం పాల్గొనడం జరిగింది. ఈ క్రమంలో అచ్చంపేట లోని పాన్ షాపులు, టీ షాపులు మరియు కిరాణా షాపులు నిర్వహించే వారికి డ్రగ్స్ మరియు నిషేధిత ఉత్పత్తులను అమ్మవద్దని, అమ్మినడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారించడం జరిగింది.

# కేంద్రం నిధులిస్తున్నా రాష్ట్రంలో అమలు కాని విద్యా హక్కు

### -- కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో విద్యాశాఖను కదిలిస్తాం: ఆర్టిఐ ఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు బాబురామ్ నాయక్


RIGHT TO INFORMATION SERVICE SOCIETY
Regd. No: 53/2026|NITI Aayog, NGO Darpan ID: TS/2026/0976823
(సమాచార హక్కు సేవా సొసైటీ) Cell : 9959054491
Office Address: H.No.105,Injapur,Turkayamjal,Rangareddy,Telangana-501510

K.BABU RAM NAIK (M.TECH)
FOUNDER & NATIONAL PRESIDENT

AMAR SINGH TILAWAT(M.A,L.L.B)
(RTISS .Chief Honorary Advisor Ex MINISTER)

సమాచార హక్కు చట్టం – 2005

తేదీ: 27-04-2026

(To) :
పౌర సమాచార అధికారి / సహాయ పౌర సమాచార అధికారి (PIO),
కమిషనర్ మరియు పాఠశాల విద్యా డైరెక్టర్ కార్యాలయం,
బి-బ్లాక్, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణ – 500004

విషయం: తెలంగాణ రాష్ట్రంలో RTE చట్టం-2009 అమలు, ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణ మరియు నిధుల వినియోగంపై 2024 నుండి 2026 నేటి వరకు ఉన్న పూర్తి సమాచారం ఇవ్వగలరు.

ప్రస్తావించిన చట్టాలు & సెక్షన్లు:

RTI చట్టం 2005 సెక్షన్లు: 2(f), 2(i), 2(j), 4(1)(a), 4(1)(b), 4(1)(i-xvii), 6(1), 6(3), 7(1), 7(5), 7(9), 8(1)(j), 8(2), 10(1), 18(1), 19(1), 19(3), 20(1), 20(2).

RTE చట్టం 2009 సెక్షన్లు: 3, 6, 8, 9, 12(1)(c), 13, 14, 16, 17, 18(1), 18(3), 19(1), 19(2), 24, 25.

కోరుతున్న సమాచారం (RTI సెక్షన్ 2(j) ప్రకారం):

(1) విద్యా హక్కు చట్టం (RTE) సెక్షన్ 12(1)(c) అమలు: తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో బలహీన వర్గాలకు కేటాయించాల్సిన 25% ఉచిత సీట్ల నిబంధనపై ఈ క్రింది సమాచారం ఇవ్వగలరు:

ఎ) 2024-25 మరియు 2025-26 విద్యా సంవత్సరాల్లో ఎంతమంది విద్యార్థులకు ఈ కోటా కింద సీట్లు కల్పించారు? (జిల్లా వారీగా సంఖ్య ఇవ్వగలరు).

బి) ఈ నిబంధనను ఉల్లంఘించిన పాఠశాలల జాబితా మరియు వారిపై తీసుకున్న చర్యల నివేదిక ఇవ్వగలరు.

సి) ఈ 25% కోటా అమలుకు సంబంధించి ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం చెల్లించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల వివరాలు ఇవ్వగలరు.

(2) ఫీజు నియంత్రణ & ఉత్తర్వులు: 2024 నుండి 2026 నేటి వరకు ప్రైవేట్ (CBSE, ICSE, IB, State) పాఠశాలల ఫీజుల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన గరిష్ఠ ఫీజు నిర్మాణం (Official Fee Structure) మరియు సంబంధిత G.O. ప్రతులు ఇవ్వగలరు.

(3) అక్రమ ఫీజులపై చర్యలు: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై 2024 నుండి నేటి వరకు అందిన ఫిర్యాదులు మరియు వాటిపై పర్యవేక్షణ చేయని సంబంధిత MEO/DEO అధికారులపై తీసుకున్న చర్యల నివేదిక (Action Taken Report) ఇవ్వగలరు.

(4) కేంద్ర నిధులు & ఆడిట్: 2024 నుండి 2026 నేటి వరకు కేంద్ర ప్రభుత్వం నుండి RTE అమలు కోసం తెలంగాణకు అందిన నిధులు మరియు ఆ నిధులను ఏ ఏ అంశాలకు (Head-wise) ఖర్చు చేశారో తెలిపే ఆడిట్ నివేదికల ప్రతులు ఇవ్వగలరు.

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**
దేశంలోని ఇతర రాష్ట్రాలు విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కల్పిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం మొండి వైఖరి అవలంబిస్తోందని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ జాతీయ అధ్యక్షులు కె. బాబురామ్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు కేంద్రం నుంచి అందుతున్న నిధులు, రాష్ట్రంలో వాటి వినియోగంపై పూర్తి స్థాయి లెక్కలు తేల్చాలని కోరుతూ విద్యాశాఖ కమిషనర్‌కు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ అధికారులకు మరియు ప్రభుత్వానికి ఈ క్రింది హెచ్చరికలు జారీ చేశారు:?జవాబుదారీతనం లేకపోతే ఊరుకోం: కేంద్ర ప్రభుత్వం నుండి అమలు కోసం కోట్లాది రూపాయల నిధులు అందుతున్నా, రాష్ట్రంలో ఒక్క పేద విద్యార్థికి కూడా ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత సీటు దక్కడం లేదు. ఈ నిధులన్నీ ఎటు పోతున్నాయి? దీనిపై కేంద్ర విద్యాశాఖకు కూడా ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే ఢిల్లీ స్థాయిలోనూ పోరాడుతామని స్పష్టం చేశారు. అన్ని రాష్ట్రాల్లో అమలు.. ఇక్కడ ఎందుకు లేదు?: దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు ఆర్ టి ఈ సెక్షన్ 12(1)(సి)ని విజయవంతంగా అమలు చేస్తున్నాయి. తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదు? ఇక్కడ ఉన్న అభ్యంతరాలేమిటి? ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే కచ్చితంగా చర్యలు తీసుకునేలా న్యాయపరంగా ముందుకు వెళ్తాము. మరియుఅధికారుల నిర్లక్ష్యంపై వేటు వేయాలి,ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టడంలో విఫలమైన ఎంఈఓ , డిఈఓ లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ వసూళ్లపై ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారుల చిట్టా తీస్తామని హెచ్చరించారు. మరియుగడువులోగా సమాధానం ఇవ్వాలి: చట్టం నిర్దేశించిన 30 రోజుల్లోగా సమగ్ర సమాచారం అందజేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర మరియు కేంద్ర సమాచార కమిషన్లను ఆశ్రయించి అధికారులకు జరిమానా పడేలా చేస్తామని ఆయన అన్నారు అదేవిధంగా' 'తెలంగాణ విద్యార్థులకు దక్కాల్సిన రాజ్యాంగబద్ధమైన విద్యా హక్కును కాపాడటం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉచిత సీట్ల భర్తీ ప్రక్రియను ప్రారంభించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ కార్యాలయాల ముట్టడి చేపడతాము" అని బాబురామ్ నాయక్ హెచ్చరించారు.


# యువ నాయకుడు నేనావత్ నాగార్జున నాయక్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**
దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నేనావత్ నాగార్జున నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్, రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్‌లు నాగార్జున నాయక్‌కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నాగార్జున నాయక్ పార్టీకి చేస్తున్న సేవలను కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రెడ్డి, నీలా రవికుమార్, కౌన్సిలర్లు వీరమోని అంజి గౌడ్, కేతావత్ రూప్లా నాయక్, ముత్యాల రవికుమార్, పొట్ట మధు, పులిజాల జాని, కేతావత్ హరిలాల్ నాయక్, బూరన్, వేముల రాజు, గుండాల వెంకటేష్ యాదవ్, జానీ, ముదిగొండ హరిదాస్, నిరంజన్, అంజి, చొల్లేటి మణి, లోకేష్ పాల్గొన్నారు

# రిసెప్షన్ కి హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్


మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చరకొండ మండలం సారంబండ గ్రామంలో గుండ్యా తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంగోత్ చంద్యా నాయక్ కుమారుడు సంతోష్ ప్రియాంక ( శిరీష) రిసెప్షన్ అత్యంత వైభవంగా వివాహం నిర్వహించారు, సోమవారం రిసెప్షన్ కు ముఖ్య అతిథులుగా హాజరైనభగవాన్ ఫౌండేషన్ చైర్మన్ బుజ్జి భాయి దూదుచౌహాన్, బిందు పృథ్వీరాజ్ చౌహాన్, రామావత్ రేణుక కృష్ణ నాయక్, మైసిగండి సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్,జటావత్ నవ్య సుమన్, జటావత్ భారతి కిషన్ నాయక్, విజయ్ గోపాల్ నాయక్, జ్యోతి శ్రీను నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ పద్మ సింగ్, పెద్దలు నాయకులు అభిమానులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బంధువులు మిత్రులు నాయకులు పెద్దలు అభిమానులు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి అండగా నిలిచిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం -- రూ.10 వేల ఆర్థిక సాయం అందజేతవెల్దండ మండలం చౌదర్‌పల్లి గ్రామంలో మానవత్వం మరోసారి పరిమళించింది. గ్రామానికి చెందిన కాటమోనీ మహేష్ కిడ్నీ మార్పిడి చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి సహాయం అందించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మానవత్వంతో స్పందించి, బాధితుడి చికిత్స కోసం రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన తరఫున గ్రామ ఉప సర్పంచ్ దోబ్బల రాజీవ్, వీరబొమ్మ బుచ్చిబాబు, వంశీ కలిసి మహేష్ కుటుంబ సభ్యులకు ఈ సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, అత్యవసర సమయంలో వెంటనే స్పందించి సహాయం అందించడం ఉప్పల వెంకటేష్ సేవాభావానికి నిదర్శనమని కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి చేయూతనివ్వడం ద్వారా సమాజంలో మంచి సందేశాన్ని పంపిస్తున్నారని అభినందించారు. బాధితుడు కాటమోనీ మహేష్ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురవుతూ, తమ కష్టకాలంలో




ఆదుకున్న ఉప్పల వెంకటేష్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సహాయాలు తమకు ధైర్యం నింపుతున్నాయని, చికిత్స కొనసాగించడానికి ఎంతో ఉపయుక్తంగా మారాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిరుపతయ్య, భరత్, అలాగే మోహన్, స్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం సేవా భావానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అభిమానులు పెద్దలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా ముగ్గురు సభ్యులను నియమించడంపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకుల సీరియస్

**హైదరాబాద్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**
తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా ముగ్గురు సభ్యులను నియమించడంపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. సోమవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధుల బృందం కమిషనర్ ను కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తను కొనసాగుతున్న యూనియన్ నుండి ముగ్గురు అనుబంధ సంఘ సభ్యులను స్వయంగా నామినేట్ చేసి నిబంధనలకు విరుద్ధంగా గత సమావేశం లో రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ సభ్యులుగా ప్రకటించారని తెలిపారు. అంతే కాకుండా వారిని సమావేశంలో కూర్చోవడానికి అనుమతించారని అన్నారు. 252 జీవో ప్రకారం వీడియో జర్నలిస్ట్, ఫోటోశ్రీ జర్నలిస్ట్, చిన్న పత్రికల నుండి ముగ్గురు సభ్యులను గత నెల రోజుల క్రితమే అధికారికంగా ఒక్కొక్కరు చొప్పున ఎంపిక చేసి ప్రకటించారని, అదే కోటా కింద మరో ముగ్గురు సభ్యులను తాజాగా నామినేట్ చేయడం, ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడకపోవడాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. నూతనంగా నియమించిన సభ్యులతో ఫోటో జర్నలిస్ట్ కోటా కింద ఇద్దరు, వీడియో జర్నలిస్ట్ కోట కింద ఇద్దరు, చిన్న పత్రికల కోట కింద ఇద్దరు సభ్యులు జీవో కు విరుద్ధంగా






TELANGANA UNION OF WORKING JOURNALISTS
PRESIDENT : ALLAM NARAYANA GENERAL SECRETARY : A.MARUTHY SAGAR
TUWJ

Date 27-04-2026

To
The Honorable Special Commissioner
Information and Public Relations Department
Government of Telangana

Subject: Complaint regarding the unauthorized inclusion of three individuals in the State Accreditation Committee

Respected Sir,

As per G.O. No. 252, the process of selecting members for the State Media Accreditation Committee was completed last month. Accordingly, official orders were issued appointing four members from

కొనసాగుతున్నారని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు . చైర్మన్ ఇష్టానుసారంగా తనకు అనుకూలమైన వ్యక్తులను సభ్యులుగా నియమించుకోవడం పట్ల వారు అభ్యంతరాన్ని తెలిపారు. వెంటనే విషయంలో చొరవ తీసుకొని సమస్య పరిష్కరించకపోతే కోర్టులో సవాలు చేస్తామని తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, ఐ జె యు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ తదితరులున్నారు.

# శంకర్‌పల్లిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- మండల అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ**

**శంకర్‌పల్లి ఏప్రిల్ 27 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-**
బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శంకర్‌పల్లి పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మాల చిన్న నరసింహులు, ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి, శంకర్‌పల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ ఎన్. మాణిక్ రెడ్డి, మహాలింగాపురం మాజీ ఎంపీటీసీ బి. యాదగిరి, నాయకులు వాసుదేవ్ కన్నా, అడ్వకేట్ ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్లు విజయ్ కుమార్, మహేందర్ రెడ్డి, శేరిగూడ సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ గండేటి శ్రీనాథ్ గౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు నరసింహారెడ్డి, బాబు, శ్రీకాంత్ రెడ్డి, మన్నే లింగం ముదిరాజ్, చారి, మైనారిటీ నాయకులు రషీద్ ఖాన్, మునీర్ ఖురేషి, సలీం పాషా, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పట్నం అవినాష్ రెడ్డి ఉదార విరాళం.. బీఆర్ఎస్ పార్టీ ఫండ్‌కు రూ.10 లక్షల చెక్కు అందజేత

**- 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కేటీఆర్‌కు చెక్కు అందించిన మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి**

**హైదరాబాద్ ఏప్రిల్ 27 భవిష్యత్ ప్రజాపాలన :-**
బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి పార్టీ ఫండ్‌కు రూ.10 లక్షల విరాళంగా చెక్కును పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పట్లోల్ల కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.



# మల్లారెడ్డిగూడెంలో వార్డు సభ్యుడితో పాటు పదిమంది బీఆర్ఎస్‌లో చేరిక

**- మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న కార్యకర్తలు -- కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**

**షాబాద్ ఏప్రిల్ 27 భవిష్యత్ ప్రజా పాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-** షాబాద్ మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు మల్లేష్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన పదిమంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు మాత్రమే చెప్పే చేతగాని ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదలతో ఆటలాడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్ల పంపిణీ పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ, కొన్ని ఇళ్లను మాత్రమే ఇచ్చి ప్రచారం చేసుకుంటోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమకు న్యాయం చేయడం లేదని, అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు కొత్తగా చేరిన కార్యకర్తలు తెలిపారు. గ్రామ నాయకుడు గణేష్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, సంజీవ్ కుమార్, గణేష్, వెంకటయ్య, ఆంజనేయులు, శ్రీకాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# భవనం పూర్తయినా.. క్రీడలకు పనికిరాని చేవెళ్ల స్పోర్ట్స్ స్టేడియం..!

**- మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి చొరవతో నిర్మాణం పూర్తి**
**- ఆటల కోసం కనీస వసతులు లేక క్రీడాకారుల ఆవేదన**
**- మైదానం ఉన్నా సామగ్రి లేక యువత నిరాశ**

**చేవెళ్ల ఏప్రిల్ 24 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం**
చేవెళ్ల నియోజకవర్గ యువతకు క్రీడా ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో నిర్మించిన స్పోర్ట్స్ స్టేడియం ప్రస్తుతం పేరుకే స్టేడియంగా మిగిలిపోయిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి చొరవతో రూ.50 లక్షల నిధులతో స్టేడియం భవన నిర్మాణం పూర్తి చేసినప్పటికీ, క్రీడలు నిర్వహించేందుకు అవసరమైన కనీస సౌకర్యాలు లేకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోంది.స్టేడియంలో క్రికెట్ నెట్స్, వాలీబాల్ కోర్టు, షటిల్ కోర్టు, రన్నింగ్ ట్రాక్ వంటి ప్రాథమిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. మైదానం ఉన్నప్పటికీ సరైన నిర్వహణ లేక యువతకు ఉపయోగపడని పరిస్థితి నెలకొంది.ప్రతిరోజూ ప్రాక్టీస్ చేయాలని ఆశించే స్థానిక క్రీడాకారులు సరైన సామగ్రి, సదుపాయాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం వెచ్చించి నిర్మించిన స్టేడియం కేవలం భవనంగా మిగలకుండా, వెంటనే అవసరమైన క్రీడా వసతులు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.






# మతం మానవత్వం



ఆ స్టేషన్లో రైలు ఆగినప్పుడు సమయం రాత్రి పది గంటలు కావస్తోంది. అప్పటికే రైలు గంట ఆలస్యమైంది. డిసెంబర్ నెల కావటంతో బాగా చలేస్తోంది. నేను ధరించిన స్వెట్టర్ చలిని పూర్తిగా అడ్డుకోలేక పోతోంది. నా భార్య భారతి చలికి తట్టుకోలేక స్వెట్టర్ పైన ఒక శాలువ కప్పుకొంది. మాకిద్దరికీ ఆకలేస్తోంది. భారతికి రైలు భోజనమంటే ఇష్టంలేదు. అందుకే రైలు దిగాక స్టేషన్‌కి దగ్గర్లో ఉన్న హోటల్‌కెళ్లి భోజనం చేద్దామని చెప్పింది. దానికి నేను ఒప్పుకొన్నాను. కానీ, రైలు ఇంత ఆలస్యంగా గమ్యం చేరుకుంటుందని మేం ఊహించనేలేదు.మేం రైలు దిగినప్పుడు ఆ స్టేషన్ మొత్తం నిర్మానుష్యంగా ఉంది. అంగళ్లు కూడా మూసి ఉన్నాయి. పైగా ప్లాట్‌ఫామ్ పైన కొన్ని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. అది చూసి మాకు ఆశ్చర్యం కలిగింది.“ఏమండీ! ఇంత పెద్ద స్టేషన్లో ఒక్క మనిషి కూడా కనపడ్డం లేదు. మనం తప్ప ఇంకెవరూ రైలు దిగలేదు. అంగళ్లు కూడా మూసి ఉన్నాయి. కనీసం టీ అమ్మే వాళ్లుకూడా లేరు. నా మనసేదో కీడును శంకిస్తోంది” కంగారుగా అంది భారతి.“విషయమేమిటో తెలుసుకుందాం, పద” అంటూ నేను సూట్‌కేసు పట్టుకొని, స్టేషన్ మాస్టర్ గదివైపు వడివడిగా కదిలాను. భారతి నన్ను అనుసరించింది.స్టేషన్ మాస్టర్ గదిలో ఆయనతోపాటు ఇద్దరు పోలీసులు కూడా ఉన్నారు.“స్టేషన్లో జనమే లేరు.ఎందుకండీ?” ఆత్రంగా స్టేషన్‌మాస్టర్‌ని అడిగాను.ఆయన నావైపు ఆశ్చర్యంగా చూసి.. “మీకు ట్రైన్లో ఎవరూ చెప్పలేదా? నగరంలో గొడవలు జరుగుతున్నాయి. కర్ఫ్యూ విధించారు” అన్నాడాయన. “అలాగా! ఆ సంగతి మాకు తెలియదు. మేం చాలాదూరం నుంచి వస్తున్నాం. మేమొక స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులం. మత సామరస్యంపై రేపు ఇక్కడ జరగబోయే ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చాం. ఆ సంస్థ ఆఫీసుకి ఫోన్ చేస్తే రెస్పాన్స్ లేదు. సెల్‌ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వస్తోంది. మీరు చెప్పేదాకా మాకు ఇక్కడి గొడవల గురించి
తెలియదు” అన్నాను.“ఈరోజు సాయంత్రం హఠాత్తుగా గొడవలు మొదలయ్యాయి. ఓచోట ఇద్దరు భిన్న మతాలకు చెందిన వ్యక్తుల మధ్య ఏదో విషయంలో చిన్న గొడవ జరిగింది. దాన్ని పెద్ద గొడవగా చిత్రించి ఇరువర్గాల వారు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దాంతో అది వైరల్‌గా మారి.. ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. రెండు వర్గాల్లోని అసాంఘిక శక్తులు ఇదే అవకాశంగా చెలరేగిపోయాయి. చీకటి పడ్డాక దుండగులు గుంపులు గుంపులుగా రోడ్ల పైకి వచ్చి కనిపించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. లూటీలు చేస్తున్నారు. వారిని కట్టడి చెయ్యటానికి నగరంలో తగినన్ని పోలీసు బలగాలు లేవు. ఈరోజు పక్క రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బందోబస్తు కోసం చాలామంది పోలీసుల్ని పంపారు. తెల్లవారేవరకు వారు తిరిగి వచ్చే అవకాశం లేదు. అందువల్ల రాత్రి మీరు సురక్షితమైన చోట తలదాచుకోవటం మంచిది” అన్నాడు స్టేషన్ మాస్టార్.“అంటే! రాత్రంతా మమ్మల్ని స్టేషన్లోనే ఉండమంటారా?” “ఇక్కడ ఉండటం కూడా మంచిది కాదు. ఇక్కడ కూడా పోలీసుల సంఖ్య తక్కువగా ఉంది. అరగంట క్రితమే ఓ అల్లరి మూక దాడి చేసింది. ప్రచి ఇరువర్గాల వారు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దాంతో అది వైరల్‌గా మారి.. ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. రెండు వర్గాల్లోని అసాంఘిక శక్తులు ఇదే అవకాశంగా చెలరేగిపోయాయి. చీకటి పడ్డాక దుండగులు గుంపులు గుంపులుగా రోడ్ల పైకి వచ్చి కనిపించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. లూటీలు చేస్తున్నారు. వారిని కట్టడి చెయ్యటానికి నగరంలో తగినన్ని పోలీసు బలగాలు లేవు. ఈరోజు పక్క రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బందోబస్తు కోసయాణీకులు భయంతో పారిపోయారు. అందువల్ల స్టేషన్‌కి దగ్గర్లో మీకు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వారి ఇంటికెళ్లండి” అన్నాడాయన.“కానీ, మేం ఈ ఊరికి కొత్త. ఇక్కడ మాకు తెలిసిన వారు ఎవరూ లేరు. మా సంస్థ వారు ఇక్కడి రాజశ్రీ హోటల్లో మా కోసం ఒక గది బుక్ చేశారు. మమ్మల్ని ఎలాగైనా ఆ హోటల్ వరకు చేర్చండి, చాలు”అభ్యర్థిస్తూ అన్నాను.“రాజశ్రీ హోటల్ స్టేషన్‌కి దగ్గరే. ఇక్కడి నుంచి సూటిగా వెళితే తొలి చౌరస్తా దాటాక రెండో చౌరస్తాలోనే ఆ హోటల్ ఉంది. నడుచుకుంటూ వెళ్లినా పదిహేను నిమిషాల్లో అక్కడికి చేరుకోవచ్చు. ఒక పోలీసును మీకు తోడుగా పంపిస్తాను. మిమ్మల్ని మొదటి చౌరస్తా దాటించి తిరిగొస్తాడు. అక్కడి నుంచి ఐదారు నిమిషాల్లో మీరు ఆ హోటల్‌కి చేరుకోవచ్చు” అంటూ ఆయన ఓ పోలీసుకు సైగ చేశాడు ఆ పోలీసు ముందుకు కదలగానే మేం అతన్నిఅనుసరించాం.ముగ్గురం స్టేషన్లోంచి బయటికి వచ్చాం. స్టేషన్ ముందు రోడ్డు నిర్మానుష్యంగా ఉంది. బయట మరింత చలిగా ఉంది. ఇప్పుడు చలి కన్నా భయం మమ్మల్ని వణికిస్తోంది. పోలీసు ముందు నడుస్తుంటే మేం వడివడిగా అతని వెనక నడవసాగాం.నాపేరు అశోక్. నా భార్య భారతి. మేం మా ఊర్లో లెక్చరర్లుగా పని చేస్తున్నాం. మాది ప్రేమ వివాహం. మేం కులమతాల కన్నా మానవత్వానికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తాం. మానవ సేవయే మాధవ సేవ అని నమ్ముతాం. పెళ్లికి ముందు నుంచే మేం సంఘసేవ చేసేవాళ్లం. ఈ సేవా భావమే మమ్మల్ని ఒక్కటి చేసింది. మాకు పుట్టే పిల్లల్ని కూడా మాలాగే ఆదర్శవంతులు చెయ్యాలని అనుకున్నాం. కానీ, మా పెళ్లయి పదేళ్లు గడిచినా మాకు పిల్లలు పుట్టలేదు. అయినా మేం నిరుత్సాహపడలేదు. తరచుగా అనాథాశ్రమాలకు వెళ్లి అక్కడి అనాథల్నే మా సంతానంగా భావించి వారికి చేతనైన సాయం చేస్తూ, వారితో సరదాగా గడుపుతూ పిల్లలు లేని లోటును తీర్చుకుంటున్నాం. మా సేవను గుర్తించి కొన్ని స్వచ్ఛంద సంస్థల వారు తమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవటానికి మమ్మల్ని ఆహ్వానిస్తుంటారు. అదే క్రమంలో రేపు మత సామరస్యంపై ఇక్కడ జరగబోయే ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి మేం ఇక్కడికొచ్చాం. కానీ, మేమీ నగరంలో అడుగు పెట్టకముందే ఇక్కడ మత కలహాలు చెలరేగి అనుభవపూర్వకంగా బోధపడింది.మేం పది నిమిషాలు నడిచాక మొదటి చౌరస్తా వచ్చింది. అక్కడ వీధి దీపాలు సరిగ్గా వెలగటం లేదు. అయితే అక్కడి నుంచి కొద్ది దూరంలో రెండో మాకు వీడ్కోలు చెప్పి వెనుదిరిగి వెళ్లిపోయాడు.మేం వేగంగా రెండో చౌరస్తా వైపు కదిలాం. అయితే మేం రెండు నిమిషాలు నడిచామో లేదో రెండో చౌరస్తాలోకి పక్కరోడ్డులోంచి ఓ పెద్ద అల్లరి మూక రావటం కన్పించింది. వారు పెద్దగా కేకలు వేస్తూ వీధి దీపాలు పగులగొడుతూ మేమున్న దిశలోనే రావటం చూసి మేం హడలిపోయాం. అంత చలిలోనూ భయం వల్ల మాకు వైపు కదిలాం.కానీ, అప్పుడే మొదటి చౌరస్తాలో కూడా పక్క రోడ్డులోంచి మరో అల్లరిమూక ప్రవేశించింది. వారు కూడా గట్టిగా కేకలేస్తూ మేమున్న రోడ్డులోకే మళ్లటం చూసి మేం భయంతో వణికిపోయాం. ముందు నుయ్యి వెనక గొయ్యి లాంటి పరిస్థితి మాది. మా మెదడు భయంతో మొద్దుబారింది. ఏం చెయ్యాలో పాలుపోలేదు.మేం ఉన్న చోట వీధి దీపాలు లేకపోవటం వల్ల ఆ అల్లరి మూకలకు మేం కనపడలేదు. కానీ, ఇంకాసేపట్లో వారి దృష్టిలో పడతాం. ఆలోగా మేం తప్పించుకోవాలి అనుకుంటూ అటూఇటూ చూశాం. రోడ్డుకు ఇరువైపులా అన్నీ మూసేసిన అంగళ్లే కన్పించాయి. తప్పించుకోవటానికి చిన్న సందు కూడా కనపడలేదు. అయితే ఆ అంగళ్ల మధ్య ఓ చిన్న ఇల్లు కన్పించింది. వెంటనే ఇద్దరం ఆ ఇంటి దగ్గరికి పరిగెత్తాం. నేను ఇంటి తలుపు తడుతూ..“ప్లీజ్! తలుపు తెరవండి” అని అరిచాను.కొద్దిక్షణాల తర్వాత ఇంట్లో లైటు వెలిగింది. తలుపు పక్కన గల కిటికీ తెరచుకుంది. ఓవ్యక్తి మమ్మల్ని తేరిపార చూస్తూ..“కౌన్?” అనడిగాడు.నేను జవాబు చెప్పబోయి కిటికీలోంచి లోపల గోడకు తగిలించి ఉన్న మక్కా, మదీన ఫొటో చూసి.. ఎందుకైనా మంచిదని ఉర్దూలో మాట్లాడాను.“సార్! మాది ఈ ఊరు కాదు. మేం ఇప్పుడే రైలు దిగి వస్తున్నాం. ఇక్కడ గొడవలు జరుగుతున్న సంగతి మాకు తెలీదు. ఇప్పుడు మేం రెండు అల్లరి మూకల మధ్య ఇరుక్కున్నాం. మీ ఇంట్లోకి రానిస్తే కాసేపు ఇక్కడ తల దాచుకుంటాం. ఆ అల్లరిమూకలు వెళ్లిపోగానే మేం కూడా వెళ్లిపోతాం” అన్నాను.

# తెలంగాణలో మరోసారి పెట్రోల్ కొరత! – బంకుల వద్ద బారులుతీరిన వాహనదారులు



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి పెట్రోల్, డీజిల్ కష్టాలు మొదలయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. రాత్రి నుంచి పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ కొరత వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. స్టాక్ ఉన్న పెట్రోల్ బంకుల్లో పెద్ద సంఖ్యలో బారులు తీరారు. గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నో స్టాక్ బోర్డుల దర్శనం : హైదరాబాద్‌లో కొన్నాళ్లుగా సీఎన్‌జీ కొరత కొనసాగుతోంది. సీఎన్‌జీ కోసం బంకుల ముందు ఆటోలు బారులు తీరాయి. పలు జిల్లాల్లోనూ పెట్రోల్, డీజిల్ దొరకటం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాల్లోనూ పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల పెట్రోల్ లభ్యత ఉండగా, డీజిల్‌కు కొరత ఉంది.సమస్యను త్వరగా పరిష్కరించాలని వేడుకోలు : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ కొరత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. రాత్రి నుంచి అనేక పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో బంకులు మూసివే శారు. దీంతో ఉద్యోగులు, ఇతర పనుల కోసం బయటకు వెళ్లాల్సిన వారు అసౌకర్యాన్ని ఎదుర్కొంటు న్నారు. మరికొన్ని పెట్రోల్ బంకుల్లో మాత్రమే ఇంధనం లభించడంతో ఆ బంకుల వద్ద వాహనదారులు బారులు తీరుతున్నారు. క్యూలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇంధన సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతు న్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా డీజిల్, పెట్రోల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహబూబాబాద్ పట్టణంలో 12 పెట్రోల్ బంక్?లు ఉండగా ఉదయం నుంచి అన్ని బంక్?లలో నో స్టాక్ అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో లారీలు, ట్రాక్టర్లు, రైతులు, వ్యాపారులు, క్రషర్ మిల్లులు, వరి కోత, మొక్క జొన్న నూర్పిడి యంత్రాల దారులు ఇబ్బందులు పడుతున్నారు. తమ వద్ద నిల్వ చేసుకున్న డీజిల్ అయిపోవడంతో వ్యవసాయ, ఆర్థిక కార్యకలాపాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయని తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారుఅపోహలకు గురికావద్దు : తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్?పీజీ గ్యాస్ సరఫరాకు నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి అపోహలకు గురికావద్దని సూచించారు. రోజుకి 9,574 కిలో లీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ మొత్తం 24,000 కిలో లీటర్ల పైగా పెట్రోల్, డీజిల్?లను బంకుల ద్వారా వాహనదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే వినియోగదారులకు 2 లక్షల 22 వేలకు పైగా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్, డీజిల్ సరఫరా, గ్యాస్ డెలివరీలపై పౌర సరఫరాల శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1967 ను సంప్రదించాలని కోరారు.

## యూరియా ఆన్‌లైన్ విధానం ఎత్తేయాలి'



**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 27 :** యూరియా ఆన్‌లైన్ విధానం ఎత్తివేయాలని, ఎరువుల బస్తాలకు ఇతర ప్రోడక్ట్ లింక్ చేయె ద్దని ఫర్టిలైజర్ పెస్టిసైడ్ సీడ్స్ డీలర్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఫర్టిలైజర్ షాపుల బంద్ సోమ వారం విజయవంతం అయింది. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానం నుండి పెస్టిసైడ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గడియారం సెంటర్ మీదుగా ర్యాలీగా వెళ్లి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిని అందజేసి మాట్లాడారు. రైతులు, డీలర్ల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ చర్యలు కంపెనీలకు కొమ్ముకాసేలా ఉంటున్నాయన్నా రు. ఎరువుల స్టాక్ పాయింట్ నుండి దుకాణా నికి సరఫరా అయ్యే రవాణా ఖర్చులు భరిం చాలని, బడా కంపెనీల పెత్తనం తగ్గించాలని కోరారు.లింకు ప్రోడక్ట్ బలవంతంగా అంటగట్టడాన్ని నిలిపివేయాలన్నారు. రాష్ట్రవ్యాప్త ఎరువుల దుకాణాల బంద్ కార్యక్రమంలో భాగంగా పెస్టిసైడ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమానికి తిప్పర్తి, కనగల్, మునుగోడు, గుర్రంపోడు, మాడుగులపల్లి మండలాల నుంచి పెద్ద ఎత్తున డీలర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఫర్టిలైజర్ ఫెర్టిసైడ్స్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి మధు, కోశాధికారి సుంకరి నాగరాజుగౌడ్, పగిడి విగ్నేష్, యాదగిరి రెడ్డి, ఉపేందర్, మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, శ్రీను, వెంకన్న, చంద్రమౌళి, నాగభూషణ్ పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుపై దృష్టి సారించాలి: మంత్రి తుమ్మల



**ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 27 :** రైతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎం తగానో కృషి చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ( వ్యాఖ్యా నించారు. అన్నదాతలు పామాయిల్ సాగుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. (సోమవారం) ఖమ్మం జిల్లాలో తుమ్మల నాగేశ్వరరావు పర్యటి ంచి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రఘు నాథపాలెంలోని రైతువేదిక వద్ద రైతు ముగింట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని శాస్త్రవేత్తలంతా కూడా గ్రామంలో ఉంటున్నారని తెలిపారు. రైతులకు యంత్రాలు అందజే యాలని తాము చూస్తున్నామని అన్నారు.ఎప్పుడు ఏ విత్తనం వేయాలో.. ఏ కాలంలో ఏ విత్తనం వేస్తే మంచిదనే విషయాలను శాస్త్రవే త్తలు చెబుతారని తెలిపారు. పామాయిల్ కూడా పండించాలని.. రఘునాథపాలెం మండలం తెలంగాణలోనే నంబర్ వన్‌గా ఉండాలని ఆకాంక్షించారు. పామాయిల్ సాగుకు సబ్సిడీ, రైతుబంధు వస్తోందని స్పష్టం చేశారు. పామాయిల్ పంట వేస్తే అంతరపంటలు వేయ్యొచ్చని... చెప్పుకొచ్చారు. కేంద్రప్రభు త్వం పెట్రోల్ కొరత తీసుకువస్తోందని.. తెలియకుండా రేట్లు పెంచుతుందని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# 25 ఏళ్ల గులాబీ పార్టీ ప్రస్థానం

**హైదరాబాద్ :**తెలుగు రాజకీయాల్లో ఆ మాటకొస్తే భారతదేశ రాజకీయాల్లో కేసీఆర్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఆయన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ (గతం లో తెలంగాణ రాష్ట్ర సమితి – టీఆర్ఎస్) 25 ఏళ్లు పూర్తి చేసుకంది. ఈ పాతికేళ్ల ప్రస్థా నంలో గులాబీ పార్టీ ఎన్నో సంక్షోభాలను ఎదు ర్కొంది, మరెన్నో ఉన్నత శిఖరాలను సైతం అధిరోహించింది. 25 ఏళ్ల కేసీఆర్ పార్టీ సాధిం చిన విజయాలను గుర్తు తెచ్చుకుంటూనే.. ఆ పార్టీ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కూడా ఓసారి సమీక్షించే ప్రయత్నం చేద్దాం. రాష్ట్ర సాధన.. అతిపెద్ద విజయం..ప్రత్యేక తెలం గాణ రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా 2001, ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి పేరిట కేసీఆర్ ఓ నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. ఆరంభంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ టీఆర్ఎస్ వెనక్కి తగ్గలేదు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆ పార్టీ కీలక పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిల్చింది. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా దిగొచ్చిన కేంద్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. చివరకు 2014లో ప్రత్యేక రాష్ట్రంగా



తెలంగాణ ఏర్పాటైంది. ఇది టీఆర్ఎస్ సాధించిన అతిపెద్ద విజయం.పదేళ్ల పాలనలో తెలంగాణపై తనదైన ముద్ర.ఉద్యమ సారథి కేసీఆర్ తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఉద్యమ పార్టీగా ప్రస్థానం మొదలుపెట్టిన టీఆర్ఎస్.. ఫక్తు రాజకీయ పార్టీగా మారింది. తెలంగాణ అవసరాలు గుర్తెరిగిన కేసీఆర్.. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ లాంటి వినూత్న కార్యక్రమాలు, పథకాలతో ప్రజలకు మరింత చేరువయ్యారు. హైదరాబాద్ నగరం కూడా ఈ పదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందింది. ఐటీ, ఫార్మా రంగాలు వేగంగా విస్తరించాయి. కేసీఆర్ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోనూ భూముల విలువ పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రూపురేఖలు మార్చే ప్రయత్నం చేశారు. దాదాపు పదేళ్ల పాలనలో తెలంగాణపై తనదైన మార్క్‌ను చూపారు.బీఆర్ఎస్‌గా మారడంతో గట్టిదెబ్బ..తెలంగాణలో సాధించిన విజయాలతో పార్టీని దేశమంతటా విస్తరించాలని కేసీఆర్ ఆలోచన చేశారు. దీంతో టీఆర్ఎస్‌ను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చారు. అయితే 2023 ఎన్నికల్లో కేసీఆర్ పార్టీ ఓటమి పాలైంది. అయినా సరే చెప్పుకోదగ్గ సీట్లు సాధించింది. ఓటమి తర్వాత కేసీఆర్ ప్రజల ముందుకు రావడానికి ఇష్టపడలేదు. ఆ తర్వాత 2024 లోక్ సభ ఎన్నికల్లో గులాబీ పార్టీ అనూహ్యంగా ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఒకప్పుడు సారు.. కారు.. పదహారు అని నినదించిన గులాబీ శ్రేణులు ఈ ఫలితం దెబ్బకు డీలా పడ్డాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఆశించిన ఫలితాలు రాలేదు.ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, లిక్కర్ స్కామ్, గొర్రెల పంపిణీలో అవకతవకలు మొదలైన వాటిని అధికార కాంగ్రెస్ హైలెట్ చేసింది. వీటి వల్ల బీఆర్ఎస్ ప్రతిష్ఠ దెబ్బతింది. గులాబీ పార్టీలోని కీలక నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లోకి వెళ్లారు.కవిత పార్టీతో ఇబ్బందేనా..?ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. లిక్కర్ స్కామ్ ఆరోపణలతో అరెస్టయ్యి, జైలుకు వెళ్లిన కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ కీలక నేతల్లో ఒకరైన కవిత పార్టీని వీడి సొంతంగా పార్టీని ఏర్పాటు చేయడం మరో ఎత్తు. తెలంగాణ రాష్ట్ర సేన పేరిట పార్టీ పెడుతున్నట్లు ప్రకటించిన ఆమె.. స్వయంగా తన తండ్రిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ వదులుకుంటే.. దాన్ని కవిత అందిపుచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. మొదట్లో హరీశ్ రావు, సంతోష్ రావులను టార్గెట్ చేసిన కవిత.. ఆ తర్వాత తన అన్న కేటీఆర్, తండ్రి కేసీఆర్‌పైనా విమర్శలు గుప్పిస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఆమెకు కౌంటర్ ఇస్తున్నప్పటికీ.. సామాన్య ప్రజలను కవిత పార్టీ ఎలా ప్రభావితం చేస్తుంది? ఎంత ప్రభావితం చేస్తుందనేది కీలకంగా మారింది.

# చివరి దశకు హైదరాబాద్ మెట్రో స్వాధీన ప్రక్రియ - ప్రభుత్వ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలపై పీటముడి



**హైదరాబాద్:** ప్రైవేట్ నిర్వహణలో ఉన్న హైదరాబాద్ మెట్రో రైలు ఫస్ట్ ఫేజ్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ కీలక దశకు చేరింది. ఎల్ అండ్ టీ మెట్రో రైలు (హైదరాబాద్) లిమిటెడ్‌కు చెందిన 100 శాతం ఈక్విటీ కొనుగోలుకు సంబంధించి షేర్ పర్చేజ్ అగ్రిమెంట్(ఎస్‌పీఏ)పై ఎల్ అండ్ టీ సంస్థ, హెచ్ఎంఆర్ఎల్(హైదరాబాద్ మెట్రో రైల్ లిమి టెడ్) సంతకాలు చేయడమే మిగిలింది. ఒకటి రెండు రోజుల్లో ఇందుకు సంబంధించిన ప్రక్రి య పూర్తవుతుందని, అప్పుడు మెట్రో ప్రభు త్వపరం కానుందని అధికారవర్గాలు చెబుతు న్నాయి.బకాయిలపై సంప్రదింపులు: మెట్రో రైలు ప్రభుత్వపరం కావడంలో వాటా కొను గోలు ఒప్పందం (షేర్ పర్చేజ్ అగ్రిమెంట్) కీలకం. ఇందులో ఎంత ధరకు వాటాలు కొంట న్నారనే సమాచారం, ప్రభుత్వానికి బకాయిప డిన ట్యాక్సులకు సంబంధించి ఇండెమ్నిటీ ఇవ్వడం, ఉద్యోగుల శాలరీలు, హెచ్ఆర్ పాలసీ అంశాలు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) కార్యకలాపాలకు సంబంధించిన విషయాలు, లోన్లు, ఎస్క్రో అకౌంట్ల సమాచారం ఉంటుంది. వీటన్నింటికి సంబంధించి ఒప్పం దాలపై ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చిన ట్లయితే సంతకాలు అయిపోతాయి. అయితే కార్మిక శాఖ, టీజీఎస్పీడీసీఎల్, జీహెచ్ఎంసీకి (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) కలిపి బకాయి పడిన రూ.379.19 కోట్లకు సంబంధించి ఇంకా సంప్రదింపులు నడుస్తున్నాయి.పేరు మార్పునకు మరింత సమయం : మెట్రో ప్రాజెక్టు వందశాతం ప్రభుత్వ ఆధీనం లోకి వచ్చినప్పటికీ రెండు మూడు నెలల వరకు ఎల్ అండ్ టీ ఎంఆర్‌హెచ్ఎల్ పేరుతోనే కొనసాగుతుంది. తక్షణం పేరు మార్చడం సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కు కొత్త పేరును ప్రతిపాదించి, అక్కడ ఆమోదించిన తర్వాత మాత్రమే పేరు మారుతుంది.అప్పటి లెక్కలు మారాయి ఇలా :మెట్రోరైలు మొదటిదశ ప్రాజెక్ట్ స్వాధీనంలో భాగంగా రూ.13,000 కోట్ల అప్పు రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఎల్‌అండ్‌టీ సంస్థకు చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.అప్పటికీ ఇప్పటికీ లెక్కలు మారాయి. ఏప్రిల్ 30 నాటికి ప్రాజెక్ట్ అప్పు రూ.13, 615కోట్లకు చేరింది. మిగిలిన రూ.1,385 కోట్లను ఈక్విటీగా చెల్లించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఏడాది పాటు ఎల్‌అండ్‌టీ ఉద్యోగుల కొనసాగింపు : మెట్రోరైలు ప్రాజెక్టు స్వాధీనం అనంతరం నిర్వాహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఎల్అండ్‌టీ ఎంఆర్‌హెచ్ఎల్ ఉద్యోగులు 115 మందిం తీసుకుంది. గిట్టుబాటు అయ్యాలా వేతనాల ఖర్చు రూ.24.3 కోట్లు హెచ్ఎంఆర్ఎల్(హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్) స్వయంగా భరించాలని నిర్ణయించింది. హైదరాబాద్ మెట్రో కార్యకలాపాలపై సూచనలు, సలహాల కోసం 6 నెలల కాలానికి ఎల్అండ్‌టీకి చెందిన సీనియర్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్ స్థాయిలోని 7 సేవలను పొందాలని నిర్ణయించారు. ఖర్చులను ఎల్‌అండ్‌టీ భరించనుంది.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం.. కేటీఆర్, హరీశ్‌రావు భావోద్వేగ ట్వీట్లు




**హైదరాబాద్, ఏప్రిల్ 27 :** తెలంగాణ రాజకీయ యవనికపై అలుపె రుగని పోరాట పటిమతో, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన భారత రాష్ట్ర సమితి నేటితో 25 వసంతాలను పూర్తి చేసుకుని, 26వ ఏట అడుగుపెడుతోంది. ఈ మైలురాయిని పురస్కరించుకుని ఆ పార్టీ అగ్రనేతలు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీ శ్‌రావు సామా జిక మాధ్యమం ఎక్స్ వేదికగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌ది విప్లవం: కేటీఆర్‌బీఆర్ఎస్ రాజకీ య పార్టీ కాదని.. ఓ విప్లవమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ తన సందేశంలో బీఆర్ఎస్ ప్రస్థానాన్ని ఒక మహోజ్వల విప్లవం గా అభివర్ణించారు. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండాగా, స్వీయ రాజకీయ అస్తిత్వ పతా కం నేటికి 25 వసంతాల మైలురాయిని అధిగ మించిందని పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ముగిం పు వేడుకల సందర్భంగా కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ఓ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఒక విప్లవమని, తెలంగాణ అస్తిత్వం కోసం మళ్లీ పునరంకితం కావాల్సిన సమయం వచ్చిందని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## అషురెడ్డి కేసులో షాకింగ్ ట్విస్ట్.. సూసైడ్ బెదిరింపుల ఆరోపణలు




**హైదరాబాద్, ఏప్రిల్ 27 :** ప్రముఖ సినీనటి, బిగ్‌బాస్ ఫేమ్ అషురెడ్డి కేసులో కొత్త మలుపులు చోటు చేసుకుంటున్నాయి. బాధితుడిగా చెప్పుకొంటున్న ధర్మేంద్ర ఇచ్చిన వివరాల ప్రకారం.. ఈ వ్యవహారం ప్రేమ, డబ్బు లావాదేవీలు, బెదిరింపుల వంటి అంశాల చుట్టూ తిరుగుతోంది. తనపై కేసు పెడితే ఆత్మహత్య చేసుకుంటానని బాధితుడు ధర్మేంద్రను గతంలో బెదిరించినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసినట్లు కూడా బాధితుడు పేర్కొన్నారు. సూసైడ్ చేసుకుంటానని హెచ్చరించిందని అన్నారు. అషురెడ్డి గతంలో రెండుసార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేసినట్లు చెప్పారు.ఆర్థిక కోణం..ఈ కేసులో డబ్బు లావాదేవీలు కీలకంగా మారాయి. ఇండియాలోనే కాకుండా యుకేలో కూడా లోన్లు తీసుకున్నట్లు తెలిపారు. ఆ డబ్బును అషురెడ్డి కోసం ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అప్పులు పెరగడంతో వాటిని తిరిగి అడగటం ప్రారంభించానని చెప్పారు. అయితే, డబ్బు అడిగిన ప్రతిసారీ.. ఆమె ఆత్మహత్య దిగిందని ఆరోపించారు.పోలీసుల చర్యలు..అనంతరం ఈ కేసులో అసలు నిజాలు బయటపడే అవకాశం ఉంది.

# ఇందిరమ్మ ఇళ్లపై సర్కార్ స్పెషల్ ఫోకస్.. జూన్ నాటికి లక్ష గృహప్రవేశాలే లక్ష్యం, అర్హుల గుర్తింపు వేగవంతం

**హైదరాబాద్:** తెలంగాణలోని నిరు పేదలకు సొంత గూడు కల్పి ంచటమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవే శపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన భూ భారతి అమలుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి యుద్ధప్రా తిపదికన సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ప్రజాప్రతిని ధులు లేవనెత్తిన రెవెన్యూ, గృహనిర్మాణ సమస్యలకు పరిష్కారం కనుగొంటామని ఇచ్చిన హామీ మేరకు మంత్రి ఈ ప్రత్యేక భేటీలకు శ్రీకారం చుట్టారు. ఉదయం నిజామాబాద్, మధ్యాహ్నం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల సమీక్షలు హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో



ఏర్పాటు చేశారు. ఈ సమావేశాల్లో జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు పాల్గొని క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో అసంపూ ర్తిగా ఆగిపోయిన సుమారు 35,200 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియపై ప్రభుత్వ నుంచి ఒక స్పష్టతకు రానుంది. ఎవరికీ కేటాయించని ఈ ఇళ్లను ఇందిరమ్మ పథకం మొదటి విడతలోని ఎల్–2 జాబితాలోని లబ్ధిదారులకు అందజేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దీనివల్ల వృథాగా ఉన్న ఇళ్లు వినియోగంలోకి రావడమే కాకుండా, పేదలకు తక్షణమే ఆశ్రయం లభిస్తుంది. అదేవిధంగా, ఇందిరమ్మ పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం సజావుగా సాగేలా చూడా ని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షల్లో కీలక చర్చ జరగనుంది. ధరణి, ఇతర భూ సమస్యల వల్ల ఇబ్బంది పడుతున్న రైతులకు భరోసా – చేయనున్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన వారు అనర్హుల జాబితా ఎల్–3లోకి వెళ్లడంపై వచ్చిన ఫిర్యాదులను రీ–వెరిఫికేషన్ చేయాలని మంత్రి నిర్ణయించారు. జూన్ మొదటి వారానికల్లా లక్ష ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయించాలనే పట్టుదలతో ఉన్న ప్రభుత్వం..

మంగళవారం, ఏప్రిల్ 28, 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# ఇంధన సమస్య.. సీఎం ఆదేశాలతో అధికారుల అలర్ట్

**అమరావతి, ఏప్రిల్ 27 :** ఇంధన సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు అప్రమత్తమయ్యారు. గత నాలుగు రోజుల నుంచి నందిగామలో డీజిల్, పెట్రోల్ లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీఎం ఆదేశాలతో నందిగామలో పలు బంకులకు పెట్రోల్, డీజిల్ చేరింది. పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు భారీగా క్యూ కట్టారు.(సోమవారం) సాయంత్రానికి అన్ని బంకులకు పెట్రోల్, డీజిల్ చేరుతుందని అధికారులు స్పష్టం చేశారు. పెట్రోల్ బంక్ నుంచే అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇంధన సమస్యతో రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. క్యానుల్లో కొట్టాలంటే వీఆర్వో దగ్గర లెటర్ తీసుకోవాలని అధికారులు తెలిపారు. తమను పట్టించుకోవట్లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు వీఆర్వో లెటర్ కావాలంటే అది తీసుకువచ్చి ఎప్పుడు కొట్టించుకోవాలని



రైతన్నలు ప్రశ్నించారు.రవాణా సేవలు ఆగకూడదు.. మంత్రి మండిపల్లి ఆదేశం..పెట్రోల్, డీజిల్ సరఫరాలో తాత్కాలిక అంతరాయాలు ఉన్నప్పటికీ రవాణా సేవలు ఆగకూడదని అధికారులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ( ఆదేశించారు. రవాణా సంస్థలు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రవాణా సంస్థలు తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. పెట్రోల్, డీజిల్ ఉన్నప్పటికీ, ప్రయాణికుల సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్సులు, ఇతర రవాణా సేవలు నిరంతరంగా కొనసాగించాలని వ్యాఖ్యా నించారు. రవాణా సంస్థలు, ప్రైవేట్ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఆం దోళన చెందకుండా తమకు సహకరించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

# విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మంత్రి లోకేశ్

**విశాఖపట్నం:** విశాఖ విమానాశ్రయానికి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చేరుకున్నారు. నగరానికి విచ్చేసిన మంత్రికి టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. టీడీపీ నేత చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్ (వైజాగ్)' అంటూ ప్లకార్డులు పట్టుకుని ఘనంగా స్వాగతించారు.ఎయిర్‌పోర్టు వద్ద మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ఆంధ్ర యూని వర్సిటీ శతాబ్ది ఉత్సవాలు, గూగుల్ ప్రతినిధుల తేనీటి విందులో పాల్గొనేందుకు నగరానికి లోకేశ్ వచ్చారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఈనెల 27వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ



కార్యక్రమానికి హాజరుకానున్న పలువురు ప్రముఖులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్వాగతం పలకనున్నారు. మరోవైపు ఈ రోజు రాత్రి నోవాటెల్ హోటల్‌లో గూగుల్ ప్రతినిధుల గౌరవార్థంవిందులో లోకేశ్ పాల్గొంటారు.

# వైఎస్ జగన్ రెడ్డి రికార్డులు ఎవరూ బ్రేక్ చేయలేరు


**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలు చూసి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఐదేళ్లపాటు డార్క్ రూమ్ పాలన చేసిన జగన్.. గొప్ప క్రెడిట్ సాధించారని అన్నారు. జగన్ క్రెడిట్లను ఏపీ ప్రజలు తట్టుకోలేక అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పినా జగన్ మాత్రం విష ప్రచారాలు ఆపట్లేదని మంత్రి వాసంశెట్టి ఆగ్రహించారు. మునుపెన్నడూ చూడని వింత ప్రవర్తనతో జగన్ సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నారని మంత్రి వాసంశెట్టి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు చూసి ఓర్వలేక జగన్ బాధపడుతున్నారని చెప్పారు. క్రెడిట్ చోరీలో జగన్ సిద్ధహస్తుడంటూ విమర్శలు గుప్పించారు మంత్రి. ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని



నాశనం చేసిన క్రెడిట్ జగన్‌కు మాత్రమే సొంత మన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేయడంతో పాటు అన్ని రంగాలను నాశనం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ వంటి పెద్ద కంపెనీల నుంచి చిన్నచిన్న కంపెనీల వరకూ యాజమాన్యాన్ని వేధించారని మంత్రి ఆరోపించారు.

# ఏపీలో మరో భారీ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం.. రూ.21వేల కోట్లతో గ్రీన్ ఎనర్జీ కారిడార్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరో తీపికబురు చెప్పి ంది. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ను (జీఈ సీ)కు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. తాజాగా ఈ ప్రాజె క్టుకు కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. జీఈసీ ప్రాజెక్టును ఎన్ని దశల్లో పూర్తి చేయనున్నారనే వివరాలు పంపాలని ట్రాన్స్‌కోను కోరారు. ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేసేందుకు వీలుగా ఈ వివరాలు అడిగారు. కేంద్రం ఈ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు రూ. 6,450 కోట్లు గ్రాంటుగా అందించనుంది.మొత్తం రూ. 21,5 00 కోట్లతో ట్రాన్స్‌కో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ను ప్రతిపాదించారు. సోలార్ పవర్ 11వేల మెగావాట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల నుంచి 7,300 మెగావాట్ల విద్యుత్ సరఫరా కోసం నెట్‌వర్క్ విస్తరించేలా ప్లాన్ చేశారు. ట్రాన్స్‌కో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ను (జీఈసీ)ను నాలుగు



దశల్లో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు ఒక్కో దశ పూర్తి చేయడానికి రెండేళ్ల చొప్పున సమయం పడుతుందని అంచనాలు వేస్తున్నారు. అందుకు తగిన విధంగా 8 ఏళ్ల నుంచి 10 ఏళ్లలో ప్రాజెక్ట్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఎగుమతికి సంబంధించి దాదాపుగా 80798 మెగావాట్ల సోలార్, విండ్, పీఎస్పీ ప్రాజెక్టులకు అమనుతులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే దాదాపు 9,386 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేశారు.. 11,725 మెగా వాట్ల పనులు కొనసాగుతున్నా యి. రాయలసీమ పరిధిలో ఎక్కువశాతం రెన్యూవల్ ప్రాజెక్టులు ఏర్పాటవుతు ండటంతో.. అక్కడి నంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను కోస్తాతో పాటుగా ఉత్తరాంధ్ర జిల్లాలకు తరలించాల్సి ఉంటుంది. అలా విద్యుత్‌ను తరలించాలంటే నెట్‌వర్క్ అవసరం చాలా ఉంది. కొత్తగా రాయలసీమ నుంచి ఉత్తరాంధ్రకు 1200 సర్క్యూట్ కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌నూ విస్తరించనున్నారు.ట్రాన్స్‌కో ముందుగానే కొత్త ప్రాజెక్టుల్ని గుర్తించి నెట్‌వర్క్ విస్తరణ కోసం ప్లాన్ చేసింది. భవిష్యత్‌లో విద్యుత్ సరఫరాకు సంబంధించి నెట్‌వర్క్‌కు సమస్యలు లేకుండా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విశాఖలో డేటా సెంటర్లతో పాటుగా పరిశ్రమలు వస్తుండంతో.. అక్కడికి విద్యుత్ సరఫరా చేయాలని నెట్‌వర్క్ చాలా ముఖ్యం అంటున్నారు.. అందుకే విస్తరణపై ఫోకస్ పెట్టారు. రాయలసీమలో ఉన్న సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టుల నుంచి విద్యుత్‌ను సెంట్రల్ నెటవర్క్‌కు అనుసంధానం చేయనున్నారు. అనంతరం 17 సబ్ స్టేషన్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ఈ జీఈసీ ప్రాజెక్టులో భాగంగా కొత్తగా నాలుగు కొత్త సబ్ స్టేషన్లు (ఒక్కొక్కటి 400 కేవీ సామర్థ్యం) కూడా అందుబాటులోకి రానున్నాయి.

# మార్ఫింగ్, ఎడిట్ ఎవరు చేశారో గుర్తులేదు' – పోలీసుల విచారణలో సజ్జల భార్గవ్‌రెడ్డి

**అమరావతి:** చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌లపై సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు చేసిన కేసు విచారణలో భాగంగా రెండవ రోజు ప్రశ్నించినప్పుడు కూడా వైఎస్సార్సీపీ నేత సజ్జల భార్గవ్ రెడ్డి దాటవేసే సమాధానాలే ఇచ్చారని సమాచారం. సోషల్ మీడియా వేదికల ద్వారా వ్యాప్తి చేసిన దుష్ప్రచారానికి సూత్రధారులు ఎవరనే విషయంపై పోలీసులు ఆయనను ప్రశ్నించారు. తాడేపల్లిలోని ఐప్యాక్, వైఎస్సార్సీపీ కార్యాలయాల నుంచి జారీ అయిన ఆదేశాలను ఎవరు స్వీకరించారని పోలీసులు అడిగారు. సోషల్ మీడియా కార్యకర్తలకు అందించే జీతాలు ప్రోత్సాహకాలకు మూలం ఏమిటని ఆరా తీశారు. షర్మిల, విజయమ్మ, సునీతలను కించపరిచేలా చేసిన పోస్టుల గురించి పోలీసులు ప్రశ్నించినప్పుడు ఆయన పదే పదే



"నాకు తెలియదు" "నాకు గుర్తులేదు" అనే సమాధానాలు మాత్రమే చెప్పారని తెలిసింది. 70కి పైగా ప్రశ్నలు అడిగిన పోలీసులు: సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేసిన కేసు సంబంధించి పులివెందుల సజ్జల భార్గవ్ రెడ్డిని రెండవ రోజున 8 గంటలకు పైగా విచారించారు. ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటలకు ప్రారంభమైన ఈ విచారణ రాత్రి 11:00 గంటల వరకు కొనసాగింది. ఈ రెండవ రోజున సమాధానాలు రాబట్టే ప్రయత్నంలో పోలీసులు 70కి పైగా ప్రశ్నలు సంధించారు. అయితే, భార్గవ్ రెడ్డి వాటన్నింటికీ దాటవేసే రీతిలోనే సమాధానాలు ఇచ్చారని అర్థమవుతోంది.రెండవ రోజు విచారణలో కూడా అధికారులకు అసంతృప్తి : ప్రత్యేకించి వర్ర రవీందర్ రెడ్డి మొదట పోస్ట్ చేసిన మార్ఫింగ్ ఫోటోలు అసభ్యకరమైన చిత్రాల 43 పేజీల సంకలనాన్ని పోలీసులు భార్గవ్ రెడ్డి వివేకానంద రెడ్డి కుమార్తె సునీత జగన్ తల్లి విజయమ్మ ఆయన సోదరి షర్మిలను లక్ష్యంగా చేసుకుని అటువంటి అభ్యంతరకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేయాల్సిన అవసరం ఏమిటని డీఎస్పీ మురళి నాయక్ ఆయనను ప్రశ్నించారు.వారిపై చేసిన పోస్టుల గురించి తనకు ఏమీ తెలియదని భార్గవ్ రెడ్డి బదులిచ్చారు. ఆ ఫోటోలను ఎవరు మార్ఫింగ్ లేదా ఎడిటింగ్ చేశారో కూడా తనకు గుర్తులేదని పేర్కొన్నారు. పోలీసులు తన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌ను అప్పగించమని కోరినప్పుడు భార్గవ్ రెడ్డి నిరాకరించారు. రెండవ రోజు విచారణలో కూడా భార్గవ్ రెడ్డి నుంచి పోలీసులకు ఎటువంటి సహకారం లభించలేదు.మళ్లీ విచారణకు వెళ్లనున్న భార్గవ్ : సజ్జల భార్గవ్ రెడ్డి విచారణ ఆదివారం నాటితో ముగిసింది. అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలో ఉన్న కొత్తకోట పోలీసుల నుంచి నోటీసులు అందుకున్నారు. ఆయన సోమవారం ఆ పోలీస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులకు సంబంధించి కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు రిజిస్టర్? అయింది.

# క్యాన్సర్ బాధిత కార్యకర్తకు ఆర్థిక సాయం.. అండగా కువైట్ టీడీపీ


**శ్రీశైలంఏప్రిల్ 27 :** కువైట్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకలా పాలు ఎన్నో సంవత్సరాలుగా చురుగ్గా సాగుతున్నాయి. ముఖ్యంగా ఎన్నారై తెలుగుదేశం పార్టీ కువైట్ విభాగానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతి, మంత్రి నారా లోకేశ్ జన్మదినం, పార్టీ ఆవిర్భావ దినోత్సవం, మహానాడు వంటి అన్ని వేడుకలను విస్తృతంగా నిర్వహిస్తూ కువైట్‌ను పార్టీకి ఒక బలమైన కంచుకోటగా నిలబెట్టారు. సేవా కార్యక్రమంలో ముందడుగు.తెలంగాణకు చెందిన టీడీపీ కార్యకర్త వి. శ్రీశైలం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఎన్నారై టీడీపీ కువైట్ నాయకుల దృష్టికి వచ్చింది. సోషల్ మీడియాలో పార్టీకి చురుగ్గా సేవలు అందిస్తున్న



శ్రీశైలంక్యాన్సర్ బారిన పడటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎన్నారై టీడీపీ గల్ఫ్ ఎంపవర్‌మెంట్ కోఆర్డినేటర్ కుదరవల్లి సుధాకరరావు, ఎన్నారై టీడీపీ గల్ఫ్ ఎంపవర్‌మెంట్ అధ్యక్షుడు మద్దిన ఈశ్వర్ నాయుడు, వారి కార్యవర్గం స్పందించారు.

# మట్నక్కజొన్న రైతులను ఆదుకోవాలంటూ కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు లేఖ

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. 2025 -26 రబీ సీజన్‌కు సంబంధించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. మొక్కజొన్న రైతులకు ధరల వ్యత్యాస చెల్లింపు పథకాన్ని(ాణభూా) వర్తింప చేయాలని విన్నవించారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాశారు. సీఎం చద్రబాబు లేఖ.. ప్రధానాంశాలు ఇవే..' ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు ఆందోళనగా ఉన్నారు. మార్కెట్‌లో ఈ పంట ధర రోజురోజుకూ పడిపోతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా మొక్కజొన్న ధర రూ. 1,600 నుంచి రూ. 1,700 మధ్య మాత్రమే ఉంది. కనీస మద్దతు ధర రూ. 2,400 కంటే చాలా తక్కువగా ప్రస్తుత మార్కెట్ ధర ఉంది. రాష్ట్రంలో సుమారు 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఇంకా 14.26 లక్షల మెట్రిక్ టన్నుల పంట కోత దశలో ఉంది.సకాలంలో



ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే రైతులు నష్టపోతారు. మొక్కజొన్న కొనుగోలుకు కేంద్రం నుంచి మద్దతు లేకపోవడంతో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతుంది. కింద ధరల వ్యత్యాసాన్ని నేరుగా రైతులకు చెల్లించాలి. ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా పరిగణించి, ధరల వ్యత్యాసంలో 100 శాతం నిధులను కేంద్రమే భరించాలి. ఈ పథకాన్ని జూన్ 2026 వరకూ పొడిగించాలి. నాఫెడ్, ఏపీ మార్క్‌ఫెడ్ సమన్వయంతో ఈ పథకాన్ని అమలు చేసేందుకు తక్షణమే అనుమతులివ్వాలి' సీఎం చంద్రబాబు లేఖలో కోరారు.

# గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన దేశ చరిత్రలో కీలక ఘట్టం

**విశాఖ:** ఉత్తరాంధ్ర అభివృద్ధి, విశాఖ నగర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. 2014లోనే విశాఖతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్సీ గుర్తు చేశారు. విశాఖను ఐటీ, ఏఐ గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దాలని అప్పుడే సంకల్పించారని అనురాధ పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధిని దెబ్బతీసిందని ఎమ్మెల్సీ అనురాధ ఆరోపించారు. వైసీపీ పాలనలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చారని, ఉత్తరాంధ్రలో భూ కబ్జాలు, కిడ్నాప్‌లు, లిక్కర్ మాఫియాలు పెరిగాయని తీవ్ర విమర్శలు గుప్పించారు. అవినీతి వాటాల కోసం వైసీపీ ఎంపీలు తమ కుటుంబసభ్యులనే ఒకరినొకరు కిడ్నాప్‌లు చేసుకున్నారని ఎమ్మెల్సీ ఆరోపించారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె ప్రశంసించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్



బిజినెస్‌ను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువస్తున్నారని ఎమ్మెల్సీ అనురాధ చెప్పుకొచ్చారు.సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేశ్ కఠోర శ్రమ ఫలితంగానే రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ వచ్చిందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. విశాఖలో ఈ డేటా సెంటర్ శంకుస్థాపన దేశ చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1.80 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఎమ్మెల్సీ వివరించారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకోవడానికి వైసీపీ నేతలు కోర్టులను ఆశ్రయించారని, చనిపోయిన రైతుల పేర్లతో పిటిషన్లు దాఖలు చేశారని ఆగ్రహించారు. కంపెనీలకు రాయితీలు ఇవ్వొద్దని కోర్టుకు వెళ్లడం ద్వారా పెట్టుబడులను అడ్డుకునేందుకు యత్నించారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి, విశాఖ నగర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. 2014లోనే విశాఖతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్సీ గుర్తు చేశారు.గూగుల్ డేటా సెంటర్‌ను గోడౌన్‌తో పోల్చడం వైసీపీ నాయకుల అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో విశాఖకు జగన్ రెడ్డి ఒక్క పెద్ద పరిశ్రమ కూడా తీసుకురాలేదని ఎమ్మెల్సీ అనురాధ మండిపడ్డారు. జగన్ తన కోసం విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించుకోవడం తప్ప రాష్ట్రాభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మంత్రి లోకేశ్ శ్రమిస్తున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ కొనియాడారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# 'నాకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదు'- దిల్లీ హైకోర్టు న్యాయమూర్తికి కేజ్రీవాల్ లేఖ



**దిల్లీ :** దిల్లీ మద్యం కేసులో ఆమ్? ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో దిల్లీ హైకోర్టు ముందు వ్యక్తిగతంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరుకాలేనని తెలిపారు. జస్టిస్ స్వర్ణకాంత ద్వారా తనకు న్యాయం జరుగుతుందనే నమ్మకం పోయిందన్నారు. అందుకే గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గాన్ని అనుసరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంతశర్మకు లేఖ రాసినట్లు చెప్పారు. అందుకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయని తెలుపుతూ ఎక్స్?లో ఓ వీడియోను విడుదల చేశారు.'ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలతో సంబంధాల"నా మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంతో ఉన్న ప్రభుత్వానికి చెందిన సంస్థలతో న్యాయమూర్తికి సంబంధాలున్నాయి. ఆమె అఖిల్ భారతీయ అధివక్త పరిషత్ వేదికలపై తరచుగా పాల్గొన్నట్లు ఆమె స్వయంగా చెప్పారు. ఆ సంస్థ ఆ సిద్ధాంతానికి అనుబంధం. నేను, నా పార్టీ ఆ సిద్ధాంతానికి వ్యతిరేకం. ఇలాంటి పరిస్థితిలో నాకు న్యాయం లభిస్తుందా? ఇక రెండో కారణం ఈ కేసులో కేంద్ర ప్రభుత్వానికి చెందిన సీబీఐ నాకు వ్యతిరకేంగా వాదిస్తోంది. న్యాయమూర్తి స్వర్ణకాంత గారి ఇద్దరు పిల్లలు కూడా కేంద్ర ప్రభు త్వానికి న్యాయవాదులుగా పని చేస్తున్నారు. కోర్టులో మనకు వ్యతిరేకంగా సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆయనే ఆ ఇద్దరికీ కేసులు ఇస్తారు. ఎంత కేసులు ఇవ్వాలి, ఏ కేసులు ఇవ్వాలి అన్నది ఆయనే నిర్ణయిస్తారు' అని కేజ్రీవాల్ తెలిపారు.న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందన్న కేజ్రీవాల్అయితే న్యాయవ్యవస్థపై తనకు పూర్తి గౌరవం, విశ్వాసం ఉందని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. 'నా మీద తప్పుడు కుట్రలు జరిగినప్పుడు న్యాయం చేసింది ఈ దేశ న్యాయవ్యవస్థే. నన్ను అరెస్ట్ చేసినప్పుడు బెయిల్ ఇచ్చింది కూడా కోర్టులే. అదే కేసులో నన్ను నిర్దోషిగా ప్రకటించింది కూడా కోర్టులే. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాపూ చూపిన సత్యాగ్రహ మార్గాన్ని అనుసరిస్తున్నాను. అన్యాయం ఎదురైతే ముందుగా సంభాషణ చేయాలని గాంధీజీ చెప్పారు. పూర్తి వినయంతో నా అభిప్రాయాన్ని న్యాయమూర్తికి వివరించాను. ఆమెను ఈ కేసు నుంచి తప్పుకోవాలని కోరాను. కానీ ఆమె తిరస్కరించారు' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.'కోర్టులో హాజరు కాకూడదని నిర్ణయించుకున్నా'ఈ పరిణామాల తర్వాత తనకు న్యాయం దొరుకుతుందన్న నమ్మకం లేదని కేజ్రీవాల్ తెలిపారు. అందుకే తాను వ్యక్తిగతంగా, న్యాయవాదుల ద్వారా గానీ దిల్లీ హైకోర్టులో హాజరుకానని నిర్ణయించుకున్నానని చెప్పారు. జస్టిస్? స్వర్ణకాంత ఇచ్చే తీర్పును అవసరమైతే సుప్రీంకోర్టులో సవాలు చేస్తానని వెల్లడించారు. ఈ విషయాన్ని లేఖ ద్వారా న్యాయమూర్తికి తెలియజేసినట్లు చెప్పారు. తాను కోర్టులో హాజరుకాకపోవడం వల్ల చట్టపరంగా నష్టపోవచ్చని అంగీకరించారు. అయినా ఆ పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ నిర్ణయం ఈ కేసుకే పరిమితమని, ఇతర కేసుల్లో ఇదే విధానం అనుసరించనని స్పష్టం చేశారు.జస్టిన్? శర్మను ఈ కేసు నుంచి తప్పించాలన్న కేజ్రీవాల్ పిటిషన్?ను ఇటీవల దిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ ఆరోపణలు సరైన ఆధారాలు లేవని, కేవలం ఊహాగానాలపై ఆధారపడ్డాయని కోర్టు స్పష్టం చేసింది. న్యాయమూర్తిపై పాక్షికత ఉందని భావించడానికి సరిపడే కారణాలు లేవని పేర్కొంది. న్యాయమూర్తి కుటుంబ సభ్యులు తమ వృత్తిని స్వేచ్ఛగా కొనసాగించవచ్చని పేర్కొంది. వారి ఉద్యోగాల వల్ల ఈ కేసుపై ప్రభావం ఉందని చెప్పడానికి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అలాగే పబ్లిక్ లేదా ప్రొఫెషనల్ కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే పాక్షికతకు సూచిక కాదని తెలిపింది.

## ఆమ్ ఆద్మీకి భారీ జలక్.. ఏడుగురి ఎంపీల విలీనాన్ని ఆమోదించిన రాజ్యసభ చైర్మెన్



**న్యూఢిల్లీ:** అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ జలక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు ఇటీవల బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఆ విలీన ప్రక్రియను సోమవారం రాజ్యసభ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారు. దీంతో రాజ్యసభ వెబ్సైట్ ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీల సంఖ్య 10 నుంచి మూడుకు పడిపోయింది. ఇక బీజేపీ సంఖ్య 106 నుంచి 113 కు చేరింది. ఇక రాజ్యసభలో ఎన్డీఏ బలంగా ఇప్పుడు 141 నుంచి 148కి పెరిగింది. దీంతో రాజ్యసభలో మెజారిటీ మార్క్ అయిన 123 సంఖ్యకు బీజేపీ చేరువు అవుతున్నట్లు తెలుస్తోంది.బీజేపీలో చేరినట్లు ఆమ్ ఆద్మీ పార్టీలు సమర్పించిన విలీన లేఖపై రాజ్యసభ చైర్మెన్ రాధాకృష్ణన్ న్యాయపరమైన అభిప్రాయాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏడుగురు ఆప్ ఎంపీలు ఆ లేఖపై సంతకం చేశారు. అయితే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీల సంఖ్యలో 2/3 మెజారిటీ ఉన్నది. దీంతో ఎంపీల విలీన ప్రక్రియకు దాదాపు క్లియరెన్స్ వచ్చేసింది. రాఘవ్ చద్దా, సందీప్ పాతక్, స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, విక్రమ్జీత్ సాహ్నే, అశోక్ మిట్టల్, రాజేందర్ గుప్తాలు బీజేపీలో చేరారు.ఆప్ ఎంపీలు రాసిన లేఖ రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్కు తగినట్లు ఉందని రాజ్యసభ్య చైర్మెన్ భావిస్తున్నట్లు తెలిసింది. ఆ షెడ్యూల్ ప్రకారం 2/3 మెజారిటీ ఉంటే, విలీనాన్ని ఆమోదించవచ్చు. మరోవైపు ఆ ఏడుగురు ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ చైర్మెన్ను కోరిన విషయం తెలిసిందే.


## మా-మాటి-మనుష్ విజయం ఖాయం



**కోల్కతా:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 'మా-మాటి-మానుష్' (తల్లి, నేల, ప్రజలు) విజయం ఖాయమని ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని రక్షించుకోవాలని, విభజన శక్తులను తిప్పికొట్టాలని ఓటర్లను కోరారు. 'మా-మాటి-మానుష్ ఇక అంచనాలకు సంబంధించిన విషయం కాదు, కాలమే సమాధానమిస్తుంది' అని అన్నారు. ఆదివారం నాడు తాను జరిపిన పాదయాత్రకు విశేషంగా స్పందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రెండో విడత ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రం 6 గంటలకు తెరపడనుండటంతో సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రజలను ఉద్దేశించి మమతాబెనర్జీ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.ఐకమత్యం, సంస్కృతి, నాగరికత బెంగాల్కు గర్వకారణమని, బెంగాల్ వారసత్వాన్ని దిగజార్చాలనుకునే విభజన, విధ్వంసకర శక్తులకు రాష్ట్రంలో చోటులేదని పరోక్షంగా బీజేపీని ప్రస్తావిస్తూ మమత బెనర్జీ ఘాటుగా విమర్శించారు. బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి నలుదిశలకు విస్తరిస్తున్న తరుణంలో ఏ దుష్టశక్తీ దానిని అడ్డుకోలేదని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు బెంగాల్ ప్రజ లకు రక్షణకవచమని, వీటిని అడ్డుకోవడం భూప్రపంచంలో ఎవరికీ సాధ్యం కాదని అన్నారు.

# బీజేపీలోకి ఏడుగురు ఆప్ ఎంపీలు- రాజ్యసభ చైర్మన్ పచ్చజెండా- 113కి చేరిన కమలదళ బలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:**బీజేపీలోకి ఏడుగురు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీల విలీనానికి రాజ్యసభ చైర్మన్ సీపీ రాధా కృష్ణన్ అధికారికంగా అనుమతించారు. దీంతో పెద్దల సభలో బీజేపీ సంఖ్యాబలం 106 నుంచి 113కు పెరిగింది. ఇక ఇదే సమయంలో రాజ్య సభలో ఆప్ ఎంపీల సంఖ్యాబలం 3కు తగ్గిపో యింది. రాజ్యసభ చైర్మన్ తాజా నిర్ణయం అనంతరం విడుదల చేసిన ఒక నోటిఫికేషన్లో ఈ వివరాలను ప్రస్తావించారు.రాజ్యసభ అధికారిక వెబ్సైట్లోనూ బీజేపీ ఎంపీల జాబితాలో ఈ ఏడుగురు ఆప్ ఎంపీల పేర్లను పొందుపరిచారు. బీజేపీలో విలీనమైన ఏడుగురు ఆప్ ఎంపీల్లో రాఘవ్ చడాఢ, సందీప్ పాఠక్, అశోక్ కుమార్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలీవాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్జిత్ సింగ్ సాహ్నీ ఉన్నారు. ఇప్పుడు రాజ్యసభలో మిగిలిన ఆప్ ఎంపీల్లో సంజయ్ సింగ్ (దిల్లీ), ఎన్ డీ గుప్తా (దిల్లీ), బల్బీర్ సింగ్ సీచేవాల్ (పంజాబ్) ఉన్నారు.ఇక ఆ ఏడుగురు మావాళ్లే : కేంద్ర మంత్రి రిజిజుబీజేపీలో ఏడుగురు ఆప్ ఎంపీల



విలీనాన్ని రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారంటూ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. ఇక నుంచి రాఘవ్ చడాఢ, సందీప్ పాఠక్, అశోక్ కుమార్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలీవాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్జిత్ సింగ్ సాహ్నీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ సభ్యులని ఆయన వెల్లడించారు. ఈ ఏడు గురు ఎంపీలు ఎన్నడూ రాజ్యసభలో లేదన్నారు.క్రమశిక్షణారాహిత్యం, అసమంజస ప్రవర్తనలకు వారు పాల్పడలేదని కిరణ్ రిజిజు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శ నిక నాయకత్వంలో దేశ నిర్మాణం చేస్తున్న ఎన్డీఏ కూటమిలోకి ఆ ఎంపీలకు స్వాగతం పలుకుతున్నానని ఆయన తెలిపారు. 'తుక్డే తుక్డే ఇండి అలయన్స్'కు ఇక వీడ్కోలు అని వ్యాఖ్యానించారు.ఫిరాయింపు ఎంపీలు మా ఆప్రాఘవ్ చడాఢ సారథ్యంలో ఆప్ ఎంపీలు కలిసి శుక్రవారం రోజే (ఏప్రిల్ 24న) బీజేపీలో చేరారు. తామంతా ఆప్ పార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు వారు వెల్లడించారు. ఏడుగురు ఆప్ ఎంపీలతో కూడిన తమ వర్గాన్ని బీజేపీలో విలీనం చేయాలని అదే రోజున రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్కు వినతిపత్రాన్ని అందించారు. రాజ్యసభలోని ఆప్నకు చెందిన మొత్తం 10 మంది ఎంపీల్లో మూడింట రెండోవంతు మంది (ఏడుగురు) కలిసికట్టుగా ఉన్నందున ఈ విలీనం రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతుందని వారు వాదించారు. ఫిరాయింపు నిరోధక చట్టం వర్తించదని రాజ్యసభ చైర్మన్కు తెలిపారు.ఇక తమ పార్టీ నుంచి ఫిరాయించిన ఏడుగురు ఎంపీల రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆదివారం రోజు రాజ్యసభ చైర్మన్కు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఒక పిటిషన్ను సమర్పించారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం ఆ ఏడుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఆయన కోరారు. పార్టీ ఫిరాయించే లోక్సభ, రాజ్యసభ ఎంపీల సంఖ్య మూడింట రెండో వంతు ఉన్నా, ఆ సమూహానికి చట్టపరమైన గుర్తింపు దక్కదన్నారు. అయితే ఏడుగురు ఆప్ ఎంపీల విలీన విన్నపానికే రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలపడం గమనార్హం. కీలక వ్యాఖ్యలతో రాఘవ్ చడాఢ ఎగ్జిట్

# 'బిడ్డను కని ఇప్పుడేమో అత్యాచారమంటూ పిటిషన్, ఇదంతా ఏంటి సహజీవనంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:**సహజీవనం విషయంలో సుప్రీం కోర్టు సం చలన వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేనప్పుడు సహ జీవన భాగస్వామి నుంచి విడిపోవడం నేరం కాదని స్పష్టం చేసింది. పెళ్లి పేరుతో నమ్మించి తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ మహి ళ దాఖలు చేసిన పిటిషన్ను జస్టిస్ బి.వి నాగ రత్న నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి ంది. తనకు 18 ఏళ్ల వయసు అప్పుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని, అప్పటికే అత కి నలుగురు భార్యలున్నా ఆ విషయం దాచి పెట్టాడని బాధితురాలు తెలిపారు.అయితే కోర్టు కేవలం పిటిషనర్ పెట్టిన కేసుపైనే దృష్టి పెడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. వివా హం లేకుండా కలిసి ఉండాలనుకుంటే, అలాం టి సంబంధాల్లో సహజంగానే కొన్ని ముప్పులు ఉంటాయని జస్టిస్ నాగరత్న ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ఏకాభిప్రాయంతో కలిసి ఉండి, బిడ్డను కూడా కన్న తర్వాత ఆ బంధం విచ్ఛిన్నం కాగానే అత్యాచారం వంటి క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని



వ్యాఖ్యానించారు. ఆ బంధం వల్ల పుట్టిన బిడ్డ కోసం మాత్రం మహిళ పోషణ ఖర్చులను కోరవచ్చని సూచించింది. ఒకవేళ వివాహం జరిగి ఉంటే, ఆమె హక్కులు మరింత మెరుగ్గా ఉండేవని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఇరుపక్షాలకు సూచించారు."ఈ కేసు సహజీవన బంధానికి సంబంధించినది. వివాహం కాకుండానే ఆ మహిళ ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఇప్పుడు ఆమె దాడి, అత్యాచారం అంటోంది. ఇదంతా ఏంటి? సమ్మతితో ఏర్పడిన బంధం చివరకు దాడిగా ఎలా మారింది కొన్నేళ్లపాటు కలిసి ఉన్న ఆ మహిళ ఇప్పుడు ఫిర్యాదు చేస్తున్నారు. పెళ్లి ప్రస్తావన లేకుండా ఏర్పడిన బంధాల్లో ఉన్న సమస్యలు ఇవి" అని న్యాయమూర్తి అభిప్రాయం వ్యక్తంచే శారు.కలిసి జీవించడానికి ఎందుకు అంగీకరిం చారుఅయితే, పిటిషనర్ తరఫున న్యాయవాది తన వాదనలు వినిపించారు. ంచడానికి ఎందుకు అంగీకరించారంటూ ప్రశ్నించారు. అలాగే బాధిత మహిళ పరిస్థితిపై సానుభూతి వ్యక్తంచేశారు. ఆ బిడ్డ పోషణ కోసం భరణం కోరవచ్చని ఆయన సూచించారు. వివాహేతర సంబంధాలు ఉండొచ్చు, కానీ అలాంటి బంధాల వల్ల జన్మించిన పిల్లలు వివాహేతర సంతానం కాదని స్పష్టం చేశారు. పెళ్లి జరిగిఉంటే చట్టపరంగా ఆమె పరిస్థితి మెరుగ్గా ఉండేదని వ్యాఖ్యానించారు. ఇరువర్గాలు ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.పరస్పర అంగీకారంతో సహజీవనం చేయడం చట్టప్రకారం నేరం కాదు!గతంలోనూ సహజీవన సంబంధాలపై అలహాబాద్? హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. వివాహితుడైన పురుషుడు వయోజనురాలైన మహిళతో పరస్పర అంగీకారంతో సహజీవనం చేయడం చట్టప్రకారం నేరం కాదని స్పష్టం చేసింది. ఎలాంటి నేరం జరగనప్పుడు పౌరుల హక్కులను పరిరక్షించే కోర్టు చర్యలకు సామాజిక అభిప్రాయాలు, నైతికత మార్గదర్శకం కావని జస్టిస్ జె.జె. మునీర్, జస్టిస్ తరుణ్ సక్సేనాలతో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. తాను ఇష్టపూర్వకంగా, స్వేచ్ఛతోనే ఆ వ్యక్తితో కలిసి జీవిస్తున్నానని ఆ మహిళ పోలీసు సూపరింటెండెంట్కు వినతిపత్రాన్ని సమర్పించినట్లు గుర్తు చేసింది. తన కుటుంబ సభ్యులు ఈ సంబంధాన్ని వ్యతిరేకించారని, తనను చంపేస్తామని బెదిరించారని కూడా బాధిత మహిళ ఆరోపించినట్లు తెలిపింది.

# మహిళా న్యాయవాదిపై కత్తితో దాడి చేసిన భర్త.



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** మహిళా న్యాయవాదిపై భర్త కత్తితో దాడి చేసిన ఘటనపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ ఘటనపై సంక్షిప్త విచారణ చేపట్టింది. కేసు రిజిస్టర్ చేసి సీనియర్ అధికారిణులతో దర్యాప్తు చేయించాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్ను ధర్మాసనం ఆదేశించింది. ఎస్పీ లేదా డీఎస్పీ ర్యాంకు అధికారిణులతో మాత్రమే దర్యాప్తు చేయించాలని స్పష్టం చేసింది.బాధితురాలి తరఫున అడ్వకేట్ స్నేహ కలిత బెంచ్ ముందు మాట్లాడుతూ.. 'ఓ మహిళా న్యాయవాది అతి దారుణంగా కత్తి దాడికి గురయ్యారు. అది కూడా భర్త ఆఫీస్లో ఆమె కత్తి దాడికి గురయ్యారు. ఆమె చికిత్స కోసం మూడు ఆస్పత్రుల దగ్గరకు వెళితే.. చికిత్స చేయడానికి ఆస్పత్రులు ఒప్పుకోలేదు' అని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. గాయపడిన బాధితురాలిని చేర్చుకునేందుకు నిరాకరించిన మూడు ఆస్పత్రుల విషయంపై కూడా దర్యాప్తునకు ఆదేశించింది. గాయపడ్డ లాయర్కు ఆర్థిక సాయం అందేలా చూడాలని అధికారులకు సూచించింది.

## లేడీస్ హాస్టల్లోకి చొరబడిన వృద్ధుడు.. ఎంబీఏ విద్యార్థినిపై అత్యాచారం

**భువనేశ్వర్:** ఒక వృద్ధుడు లేడీస్ హాస్టల్లోకి చొరబడ్డాడు. ఎంబీఏ చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధిత యువతి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ వృద్ధుడ్ని అరెస్ట్ చేశారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్లో ఈ సంఘటన జరిగింది. గంగాపడ ప్రాంతంలో నివసించే 67 ఏళ్ల దీపక్ ప్రధాన్, కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. ఆ షాపు పక్కనే మహిళా హాస్టల్ ఉన్నది. ఏప్రిల్ 24న వృద్ధుడైన దీపక్ ప్రధాన్ ఆ లేడీస్ హాస్టల్లోకి చొరబడ్డాడు. ఛత్తీస్గఢ్లోని బిలాస్పూర్కు చెందిన ఎంబీఏ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధిత యువతి దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో ఆమెను వైద్యపరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు.మరోవైపు నిందితుడైన దీపక్ ప్రధాన్ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ వృద్ధుడిపై కేసు నమోదు చేశారు. లేడీస్ హాస్టల్లోకి అతడు ఎలా ప్రవేశించాడన్న దానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ వృద్ధుడ్ని ప్రశ్నించిన తర్వాత జ్యుడీషియల్ కస్టడీకి అప్పగిస్తామని చెప్పారు.

## బీజేపీకి బీ టీమ్ బి గా ఆప్ ఎంపీల విలీనంతో నిజస్వరూపం బయటపడింది

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:**ఆప్నకు చెందిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనం కావటంతో ఆమ్ఆద్మీ కన్వీనర్ కేజ్రీవాల్ పార్టీ నిజ స్వరూపం బయటపడిందని కాంగ్రెస్ పేర్కొంది. ఆ పార్టీ బిలియనీర్ల పార్టీ అని, డబ్బు ఉన్నవారికే రాజ్యసభ సీట్లు కేటాయించిందని ఆరోపించింది. పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ను ఎదుర్కొనేందు కు బీజేపీకి ఆప్ సహాయపడుతోందని ఆ పార్టీ నేత అజయ్ మాకెన్ విమర్శించారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 6శాతం ఓట్లు సాధించిన బీజేపీ, ఆప్ ఎంపీల చేరికపై ఏం సమాధానం ఇస్తుందని ప్రశ్నించారు. బీజేపీకి ఆమ్ ఆద్మీపార్టీ



బీ-టీం అని తమ పార్టీ ఎప్పుడూ చెబుతూనే ఉంటోందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ పేరును అరబ్ ఆద్మీయోంకా పార్టీగా మార్చాలని అజయ్ మాకెన్ అన్నారు. డబ్బు కోసం ప్రశాంత్ భూషణ్, అశుతోష్, యోగేంద్రయాదవ్లకు రాజ్యసభ సీట్లు ఇవ్వలేదని ఆరోపించారు."రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు పార్టీని వీడి బీజేపీలో చేరారు. ఇక్కడికి రాకముందు నేను రాజ్యసభ వెబ్సైట్ను పరిశీలించాను. ఆ ఏడుగురు ఎంపీల పేర్లు ఇప్పుడు బీజేపీ పక్షం కింద నమోదై ఉన్నాయి. ఒక రకంగా చెప్పాలంటే రాజ్యసభ కూడా ఈ మార్పును ఆమోదించింది. గత రెండు మూడు రోజులుగా అనేక విషయాలు చర్చకు వచ్చాయి. వాటిలో రెండు విషయాలను నేను ప్రస్తావిస్తాను. కాంగ్రెస్ పార్టీ తరఫున నేను లేవనెత్తిన ఒక అత్యంత ముఖ్యమైన అంశం ఉంది. పంజాబ్ దేశానికి సరిహద్దు రాష్ట్రం. మన సరిహద్దులను గతంలో, వేర్పాటువాద శక్తులకు మద్దతునిస్తూ, అశాంతిని సృష్టించేందుకు బాహ్య శక్తులు చేసిన ప్రయత్నాలను ఈ రాష్ట్రం ప్రత్యక్షంగా చూసింది. ఇప్పుడు, మరోసారి, దేశాన్ని విభజించి పంజాబ్ను వేరు చేయాలని కోరుకునే అటువంటి వేర్పాటువాద శక్తులు మళ్లీ తలలెత్తడం ప్రారంభించాయి"

# వైశాఖంలో అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం? ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!

ఏటా వైశాఖ శుద్ధ దశమి నుంచి వైశాఖ బహుళ పాడ్యమి వరకు పంచాహ్నికంగా, స్మార్త ఆగమ రీతిలో, ఆపస్తంబ సూత్రం రీత్యా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరుగుతుంది. అన్నవరంలో స్వామికి జరిగే ఈ కల్యాణోత్సవాలనే అన్నవరం సత్యదేవుని బ్రహ్మోత్సవాలు అంటారు. 2026 లో ఈ కల్యాణోత్సవాలు ఏప్రిల్ 26 నుంచి మే 02 వరకూ జరగనున్నాయి. 27 వ తేదీ సోమవారం స్వామి కల్యాణం జరగనుంది. ఈ సందర్భంగా అన్నవరం క్షేత్ర విశేషాలు, స్వామి కల్యాణోత్సవ వేడుకలు గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.



**సత్యప్రమాణాల సత్యదేవుడు**

కాకినాడ జిల్లా అన్నవరంలో వెలసి అందరినీ సన్మార్గంలో నడిపించే దేవదేవుడు శ్రీ సత్యనారాయణ స్వామి. స్కంద పురాణంలో, అగ్ని పురాణంలో అన్నవరం క్షేత్ర మహత్యాన్ని గురించి వివరించి ఉంది. ఆంధ్రప్రదేశ్?లో తిరుమల తరువాత అంతటి ప్రసిద్ధి చెందిన క్షేత్రం అన్నవరం అని ఈ క్షేత్ర స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**స్థల పురాణం**

మేరుపర్వత పుత్రుడైన రత్నకుడు ఆ పరమాత్మను తన భుజాలపై మోసే భాగ్యాన్ని ప్రసాదించమని తపస్సు చేశాడు. అంతట శ్రీ మహావిష్ణువు తన భక్తుని అనుగ్రహించదలచి ఔషధాలకు నిలయమైన అంకుడు చెట్టు మొదట్లో విగ్రహ రూపంలో వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు. అలా శ్రీహరి కోసం గిరిగా మారిన రత్నకుడు, రత్నగిరిగా మారగా అక్కడ వెలసిన శ్రీహరి సత్యనారాయణ స్వామిగా పూజలందుకుంటున్నాడు.

**ఆలయ చరిత్ర**

1891లో కిర్లంపూడి జమీందారులు అన్నవరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. రెండస్థులతో నిర్మితమైన ఈ ఆలయం రథాకారంలో ఉండి, సూక్ష్మంగా పరిశీలిస్తే నాలుగు దిక్కుల్లో నాలుగు చక్రాలున్నట్లుగా కనిపిస్తుందని అగ్ని పురాణంలో పేర్కొని ఉంది.

**ఆలయ విశేషాలు**

అన్నవరం సత్యదేవుని ఆలయంలో మహిమాన్వితమైన మహా యంత్రం, సమయాన్ని సూచించే సూర్య స్తంభం ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి. స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తులు ముందుగా మొదటి అంతస్తులో ఉన్న స్వామి వారి పాదాలను, ఆలయ మూల స్తంభాన్ని దర్శించుకుని అనంతరం రెండో అంతస్తులో వెలసి ఉన్న సత్యదేవుని దర్శించుకుంటారు. గర్భాలయంలో ఒకే పీఠంపై సత్యనారాయణ స్వామి, అమ్మవారు, శివుడు వెలసి ఉండడం విశేషం.

**సత్య స్వరూపుడు**

శ్రీమన్నారాయణుని మరో రూపమైన వీర వేంకట సత్యనారాయణ స్వామి సత్యానికి సాక్షీభూతుడు. ఈ క్షేత్రంలో వెలసిన అమ్మవారిని అనంతలక్ష్మి దేవి అంటారు. అయితే స్వామితో కలిసి జోడించి చెప్పేటప్పుడు రమా సత్యవతి, లక్ష్మి అనంత లక్ష్మి అనే వ్యావహారిక నామాలు జోడించడం విశేషం. అనంతమైన సంపదలు ప్రసాదించే తల్లి కాబట్టి ఈ అమ్మవారిని అనంతలక్ష్మి అంటారు.

**త్రిమూర్త్యాత్మకం**

అన్నవరంలో వెలసిన స్వామి రూపంలో త్రిమూర్తులు నిక్షిప్తమైన ఉన్నందున ఈ స్వామి త్రిమూర్త్యాత్మకంగా భాసిల్లుతున్నాడు.

**మీసాల దేవుడు**

సత్యం, నారాయణం కలిసిన సత్యనారాయణ స్వామి పరాక్రమానికి, వీరత్వానికి ప్రతీక. అందుకే ఎక్కడా లేని విధంగా అన్నవరం సత్యనారాయణ స్వామి విగ్రహానికి పెద్ద పెద్ద మీసాలు ఉంటాయి. అందుకే ఈ స్వామిని మీసాల దేవుడని కూడా అంటారు.

**కమనీయం స్వామి కల్యాణం**

ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి రోజు అన్నవరంలో శ్రీ సత్యనారాయణ స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. సత్యనారాయణ స్వామివారు అనంత లక్ష్మీ సత్యవతీ దేవిని పరిణయం చేసుకునే ఈ మహోత్సవం పంపానదీ తీరంలో, రత్నగిరి క్షేత్రంలో కన్నుల పండుగగా జరుగుతుంది. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణం ప్రధాన ఘట్టం.

**కల్యాణ విశేషాలు**

ఐదు రోజుల పాటు జరిగే స్వామివారి కల్యాణోత్సవాలలో భాగంగా మొదటి రోజు సాయంత్రం స్వామిని, అమ్మవారిని వధూవరులుగా అలంకరిస్తారు. అర్చకులు, పండితులు పెండ్లి కుమారుని తరపు, పెళ్లి కుమార్తె తరపు అంటూ రెండుగా విడిపోతారు. ఈ సందర్భంగా ఇరు వైపులవారు స్వామి, అమ్మవారి కీర్తిప్రతిష్ఠలను కీర్తిస్తూ, ఛలోక్తులతో సరస సంభాషణలతో తాంబూలాలు మార్చుకుంటారు. అనంతరం వివాహానికి ముందురోజు సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవం నయనానందకరంగా సాగుతుంది.

**కల్యాణం కమనీయం**

ఇక వైశాఖ శుద్ధ ఏకాదశి రోజు సాయంత్రం చల్లని వెన్నెలలో శ్రీ సత్యదేవుని కల్యాణం అనంతలక్ష్మితో మనోహరంగా సాగుతుంది. అనంతరం అరుంధతి నక్షత్ర దర్శనం, వనవిహారం ఆసక్తికరంగా సాగుతాయి. ఈ సందర్భంగా సత్యనారాయణుడు గరుడ వాహనంపై ఊరేగగా, అమ్మవారు గజ వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తారు. అలాగే రావణబ్రహ్మ వాహనం, రథోత్సవం వంటివి కూడా ఈ కల్యాణంలో ప్రధాన ఘట్టాలు.


**పెళ్లి పెద్దలు వీరే!**

శ్రీ సత్యనారాయణ స్వామి వారి వివాహానికి సాక్షాత్తు సీతారాములు పెళ్లి పెద్దలుగా వ్యవహరించడం విశేషం. వివాహ వేడుకల్లో భాగంగా జరిగే ఊరేగింపు సమయంలో శ్రీ సీతారాముల్ని కూడా ఆంజనేయుని వాహనం పైన ఊరేగించడం కనుల పండుగగా సాగుతుంది. అన్నవరం సత్యనారాయణ స్వామి కల్యాణాన్ని వీక్షించిసీతారాముల్ని కూడా ఆంజనేయుని వాహనం్గా, స్వామి సమక్షంలో వివాహం చేసుకున్న, వివాహానంతరం అన్నవరం సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకున్నా వైవాహికబంధంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని విశ్వాసం. మనం కూడా అన్నవరం వెళ్లి సత్యనారాయణ స్వామి కల్యాణమహోత్సవాన్ని కళ్లారా తిలకించే భాగ్యాన్ని సొంతం చేసుకుందాం.

**నమామి సత్య దేవాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# మొటిమలు, నల్ల మచ్చలకు "తులసి" – నిపుణులు ఏం చెప్పున్నారంటే!



:మచ్చలేని సౌందర్యాన్ని సొంతం చేసుకోవడానికి మగువలు విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. ఇందుకు మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు, సహజసిద్ధమైన కూడా ఉపయో గపడతాయంటున్నారు నిపుణులు. మన ఇంటి ఆవరణలో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయని చెబుతున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం! మొటిమలు : ఆరోగ్యానికి తులసి చేసే మేలు అంతాఇంతా కాదు. సౌందర్య పోషణలోనూ కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో యుక్తవయసులో మగువలను ఎక్కువగా వేధించే చర్మ సమస్యల్లో మొటిమలు ఒకటి. ఈ సమస్యకు పరిష్కారంగా తులసి ఉపయోగపడుతు ందంటున్నారు నిపుణులు. దీని కోసం 10 నుంచి 12 తులసి ఆకులు, మూడు లేదా నాలుగు వేపాకులు, చెంచా గంధం పొడి, నాలుగైదు చెంచాల గులాబీ నీరు కలిపి మెత్తగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్?లాగా రాసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల వరకు ఆరనిచ్చి, ఆ తరవాత చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. తద్వారా, చర్మగ్రంథుల లోపలికి చొచ్చుకుని పోయి శుభ్రం చేస్తుంది. ఫలితంగా, మొటిమలూ, వాటి తాలుకూ మచ్చలు తగ్గుతాయట.

గంజి నీళ్లను పారబోస్తున్నారా? – ఇలా ఉపయోగిస్తే ఎన్నో ప్రయోజనాలట!

కాంతిమంతంగా : మెత్తగా చేసిన తులసి ఆకుల గుజ్జులో పావు చెంచా పాలపొడి, నీళ్లు కలుపుకోవాలంటున్నారు నిపుణులు. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకి పూతలా రాసుకోవాలట. 15–20 నిమిషాలయ్యాక చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తుంటే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది. తులసి బ్లాక్?హెడ్స్, నల్ల మచ్చలు, ముడతలు, చర్మ సమస్యలను తగ్గిస్తుందనిచర్మం తేజోవంతంగా : గుప్పెడు తులసి ఆకుల్ని మెత్తగా చేసుకొని, దానికి కాస్త టొమాటో గుజ్జు, చెంచా తేనె చేర్చి ముఖానికి రాసుకోవాలి. రోజూ ఉదయాన్నే ఈ మిశ్రమం రాసుకోవడం వల్ల ముఖంపై పేరుకునే జిడ్డు నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, చర్మం తేజోమంతంగా కనిపిస్తుందంటున్నారు. టోనర్‌గా : తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్?గా కూడా వాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు, ముఖం కాంతివంతంగా మారుతుందని చెబుతున్నారు.

నల్ల మచ్చలుంటే : ముఖంపై నల్లమచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుందంటున్నారు నిపుణులు. తులసి ఆకుల రసానికి కొంచెం నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలట. 30 నిమిషాల తర్వాత చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది. చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.




భారత్‌లో ఆఫ్–రోడ్ రేసింగ్?పై 'హోండా' ఫోకస్– కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం! ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ ఖ స్కూటర్ ఇండియా (ఎవీూ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్–రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి భారతదేశంలో ఆఫ్–రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎవీూ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపారమైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్–బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది. ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్–రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅస్త్రు ాఅవ మీఝవ ఝఎవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్‌సైకిల్ రేసింగ్ ఛాంపియన్‌షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది. అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీూఖీ250= వీశీశీ3–ంజూపం పిస్తోంది. ఆఫ్–రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది.

మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్–రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!

'ఏకాగ్రత, జ్ఞాపకశక్తి' తగ్గిపోతోందా – ఈ పనులతో మీ బ్రెయిన్ షార్ప్‌గా పనిచేస్తుందట!

జ్ఞాపకాలు పదేపదే గుర్తుకొస్తూ మనల్ని ఉక్కిరిబిక్కిరి చేసే అరుదైన ఆప్తులు. జ్ఞాపకశక్తిని కలిగి ఉండటం ఓ అరుదైన వరం. అదే లేకుంటే మన జీవితానికి ఎలాంటి విలువ లేదు. వ్యక్తి సామాజిక, భావోద్వేగ స్పందనల్లో, అర్థవంతమై పనితీరుల్లో జ్ఞాపకశక్తి కీలక పాత్ర పోషిస్తుంది. మరి ఇంతటి శక్తి సాధనం మన బ్రెయిన్?లో ఎలా పనిచేస్తుంది? ఎప్పుడో జరిగిన సంఘటనల్ని సైతం ఇప్పటికీ ఎలా గుర్తుంచుకుంటుంది? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం! జ్ఞాపకాలు 3 రకాలు :సెన్సువల్ మెమొరీ : దీన్నే ఇంద్రియ జ్ఞానం లేదా షార్ట్ టర్మ్ మెమొరీ అని కూడా అనొచ్చు. కొన్ని మిల్లీసెకన్లు మాత్రం ఇది ఉంటుంది. వాసన, శబ్దాలు, దృశ్యాలు లాంటి వాటిని అర్థం చేసుకునేంత సేపు మాత్రమే ఈ జ్ఞాపకం పనిచేస్తుంది. కళ్లు, ముక్కు, నాలుక, చెవులు, చర్మం నుంచి వచ్చే సమాచారాన్ని మెదడులోని ఐదు ఇంద్రియా జ్ఞాన ప్రాంతాలు ప్రాసెస్ చేయడానికి ఇది ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. వర్కింగ్ మెమొరీ : మెదడులోని సమాచారాన్ని కొద్ది సేపు మాత్రమే తాత్కాలికంగా గుర్తుంచుకుని, దాన్ని ఉపయోగించడానికి సహాయపడే మానసిక వ్యవస్థ ఇది. ఎలాగంటే, ఓ వ్యక్తి చెప్పిన మొబైల్ నంబరు లేదా చిరుమానాను రాసే వరకు గుర్తుంచుకుంటంది. ఇది బలహీనంగా ఉంటే చదవడం, నేర్చుకోవడం, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బందులు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు. లాంగ్ టర్మ్ మెమొరీ : జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలు, అలవాట్లు, నైపుణ్యాలు, సమాచారం, అనుభవాలు, వాస్తవాలు, భావోద్వేగ అనుబంధాలు లాంటి వాటిని బ్రెయిన్?లో సుదీర్ఘకాలం నిక్షిప్తం చేసే సామర్థ్యం దీనిది. అపరిమితమైన సమాచారాన్ని ఇది భద్రపరుస్తుందంటున్నారు నిపుణులు. జ్ఞాపకాల్ని స్టోరేజ్ చేయడం, అవసరమైనప్పుడు రీకాల్ చేసుకోవడం దీని విధులని పేర్కొంటున్నారు. మీ పిల్లల్లో ఈ లక్షణాలు ఉన్నాయా? – అయితో పోషకాహార లోపం ఉన్నట్టేనట! వర్కింగ్ మెమొరీ పరిమితం : మనం ఎంత సమర్థంగా చదవగలం, గుర్తుంచు కోగలం అన్న దానిని వర్కింగ్ మెమొరీ నిర్ధారిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మన అలవాట్లను మార్చుకోవడం, కొన్ని రకాల సులభతర పద్ధతుల్ని అలవరచుకోవడం ద్వారా వర్కింగ్, దీర్ఘకాల జ్ఞాపకాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని అంటున్నారు. ఫోన్లకు దూరంగా జరగండి : స్మార్ట్?ఫోన్లు మీ వర్కింగ్ మెమొరీ సామర్థ్యాన్ని తగ్గిస్తాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ముఖ్యంగా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందట. చివరికి ఫోన్ మీకు దగ్గరలో ఉన్నా, సైలెంట్ మోడ్?లో పెట్టినా, జ్ఞాపకశక్తిని అందుకునే సామర్థ్యాన్ని హరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, మనకు తెలియకుండానే మెదడు స్మార్ట్?ఫోన్లు వైపు లాగుతుంటుంది. కనీసం నోటిఫికేషన్లు అయినా చూద్దామనే భావన మనసులో కలుగుతూ ఉంటుంది. కాబట్టి, ఒక అంశంపై దృష్టి సారించాలనుకున్నప్పుడు ఫోన్?ను దగ్గరలో లేకుండా చూసుకోవాలి. మెదడుతో పరుగులు వద్దు : చదువు, ఉద్యోగం,



ఉద్యోగాల ఒత్తిడి మన బ్రెయిన్?లోని జ్ఞాపకశక్తి జాగాను చాలా వరకు కబ్జా చేస్తాయి. ఏ విషయంలోనైనా మీరు ఆందోళన చెందుతున్నా, పరుగులు తీసే ఆలోచనలతో పక్కదోవ పడుతున్నా, వర్కింగ్ మెమొరీని చాలా వరకు ఖర్చు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మెదడు ఆలోచనల్ని అదుపులో పెట్టుకోవడం, సేదతీరడం లాంటి సాధనాల ద్వారా క్రియాశీలక జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చని, ఒత్తిడిని తగ్గించుకోవచ్చంటున్నారు. యోగా, ధ్యానం, బ్రీతింగ్ టెక్నిక్?లు దీనికి సహాయపడతాయట. ముక్కు ద్వారా లోతైనా శ్వాస తీసుకొని, కొద్ది సేపు ఆపి, నోటి ద్వారా నెమ్మదిగా గాలి వదలడం లాంటి సాధనాలు చేయొచ్చు. ఇలా 5 నిమిషాల పాటు పునరావృతం చేసినట్లయితే నాడీ వ్యవస్థపై ఒత్తిడి తగ్గి, అభ్యసన అవకాశాలు మెరుగుపడతాయని పలు అధ్యయనాల్లో తేలింది. చంకింగ్?ను (విభజన) పాటించండి : పెద్ద సమాచారం లేదా డేటాను చిన్నచిన్న అర్థవంతమైన ముక్కలుగా విభజించి సులభంగా గుర్తు పెట్టుకునే, ప్రాసెస్ చేసే ప్రక్రియను అలవాటు చేసుకోమంటున్నారు నిపుణులు. ఎలాగంటే, కొన్ని ఫోన్ నంబర్లు లేదా జాబితాలు/పదాల్ని గుర్తు పెట్టుకోవాలనుకోండి. వాటిని చిన్న చిన్న ముక్కలుగా విడగొట్టి గ్రూపులుగా మెదడులో భద్రపరచుకుంటే, వాటిని జ్ఞప్తికి తెచ్చుకోవడం ఈజీ అవుతుంది. ఈ క్రమంలో స్టేజీ ఎక్కి ఒక ప్రజంటేషన్ ఇవ్వాలన్నా ఇదే పద్ధతిని పాటిస్తే, మీరు చెప్పే ముఖ్యమైన పాయింట్లు వినే వారికి చక్కగా అర్థమవుతాయి. అర్థవంతమైన సమాచారాన్ని ఒక క్రమ పద్ధతిలో విభజించే విధానాన్ని అలవరచుకోవడం ఇక్కడ చాలా కీలకం. దీనివల్ల బ్రెయిన్?పై భారం తగ్గి సునాయసంగా జ్ఞాపకం చేసుకోగలుగుతామట. తిరిగి పొందడం అలవరుచుకోండి : ఒక విషయాన్ని నేర్చుకున్న తర్వాత దాన్ని ఎంత త్వరగా మరిచిపోతామో 19వ శతాబ్దంలో జర్మనీ మానసిక శాస్త్రవేత్త హెర్మన్ ఎబింగాస్ (ఆధారాలతో రుజువు చేశారు. మనం నేర్చుకున్న విషయాల్లో కొన్నింటిని కనీసం 30 నిముషాల్లోపే, దాదాపు సగభాగం వరకు మరిచిపోతామని ఆయన శాస్త్రీయంగా నిరూపించారు. మిగిలిన వాటిని మరుసటి రోజుకు మరిచిపోతామని పేర్కొన్నారు. స్వల్ప సమయంలో ఎక్కువ విషయాన్ని నేర్చుకోవాలనుకున్నప్పుడు ఒకసారి విన్న, చూసిన, నేర్చుకున్న దానిని తిరిగి పొందడం ద్వారా సాధాన చేయాలన్నారు. నోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి బదులుగా వాటిని పక్కనబెట్టి, ముఖ్యమైన భావనల్ని మననం చేసుకోవడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. నోట్స్ చూడకుండా, మీరు ఒక విషయాన్ని వేరొకరికి బోధిస్తున్నట్లుగా, చురుకుగా బిగ్గరగా అంటూ ఉండమని సూచిస్తున్నారుమధ్యలో విరామం తీసుకోండి : ఒకేసారి మొత్తం చదవకండి. విషయాన్ని దీర్ఘకాలికంగా గుర్తుంచుకోవడం కోసం, మధ్యనోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి మధ్యలో విరామం తీసుకుంటూ రివిజన్ చేయండి. దీనివల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. కొత్త విషయాన్ని నేర్చుకున్న 2 రోజులు, 7 రోజులు, చివరగా 30 రోజుల తర్వాత రివిజన్ చేయండి. ఈ రోజు, రేపు, ఎల్లుండి చదివి, 7వ రోజున ఆ విషయం గుర్తుందో లేదా తనిఖీ చేయడానికి పేపర్ లేదా కంప్యూటర్?పై రాయండి. సరిగా నిద్రపోండి : గాఢ నిద్రలో జ్ఞాపకాలు స్థిరపడతాయంటున్నారు నిపుణులు. క్రమబద్ధమైన నిద్రవేళలు జ్ఞాపక శక్తి పెరుగుదలకు దోహదపడతాయని సూచిస్తున్నారు. వ్యాయామం : ఏరోబిక్ వ్యాయామం మెదడుకు రక్త ప్రసరణను పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని పేర్కొంటున్నారు. జ్ఞాపకం అనేది కేవలం మేధస్సుకు సంబంధించిన విషయం ఒక్కటే కాదని, అది వ్యూహానికి సంబంధించిందని తెలియజేస్తున్నారు. మన జీవన విధానంలో, చదువులో, పనిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే జ్ఞాపక శక్తిని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చునని సలహా ఇస్తున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

మంగళవారం ,
ఏప్రిల్ 28 , 2026

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# కెమెరా సాక్షిగా చేతులు జోడించి సారీ చెప్పిన వైభవ్.. కారణం తెలిస్తే ఫిదా అవ్వాల్సిందే

ఐపీఎల్ 2026లో మరోసారి సంచలనం నమోదైంది. చిన్న వయసులోనే భారీ సిక్సర్లతో విరుచుకుపడుతున్న రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన బ్యాట్‌తో స్టేడియాన్ని షేక్ చేసేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాది ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన రెండో సెంచరీని నమోదు చేశాడు. అయితే ఇంతటి భారీ ఇన్నింగ్స్ ఆడిన తర్వాత వైభవ్ కెమెరా సాక్షిగా తన తండ్రికి చేతులు జోడించి సారీ చెప్పడం ఇప్పుడు అందరి మనసు గెలుచుకుంటోంది. ఈ ఆసక్తికరమైన ఘటన వెనుక ఉన్న అసలు కారణం ఏంటో తెలుసుకుందాం.రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఐపీఎల్‌లో మోస్ట్ డేంజరస్ బ్యాటర్‌గా మారిపోయాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వైభవ్, అదే ఊపుతో 36 బంతుల్లో సెంచరీ మార్కును అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఒక భారతీయుడు సాధించిన అత్యంత వేగవంతమైన సెంచరీగా ఇది నిలిచింది. గత సీజన్‌లో 35 బంతుల్లోనే సెంచరీ కొట్టి రికార్డు సృష్టించిన వైభవ్, ఇప్పుడు మరోసారి అలాంటి మెరుపు ఇన్నింగ్స్ ఆడి అందరినీ ఆశ్చర్యపరిచాడు.మ్యాచ్ ముగిసిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ ఒక వీడియోను షేర్ చేసింది. అందులో టీమ్ మేనేజర్ రోమీ భిందర్ వైభవ్‌తో సరదాగా ముచ్చటించారు. "నీ బ్యాటింగ్ చూసి మీ నాన్న చాలా గర్వంగా ఉన్నారు కానీ.. అవుట్ అయిన తర్వాత నువ్వు గ్రౌండ్ లో ఉన్న కోచ్‌ల కాళ్లు ఎందుకు మొక్కలేదు అని అడుగుతున్నారు" అని భిందర్ చెప్పారు. దీనికి వైభవ్ స్పందిస్తూ.. "అవుట్ అయిన తర్వాత చాలా మంది సీనియర్లు అక్కడ ఉన్నారు.. ఆ సమయంలో ఆలోచనల్లో ఉండి కోచ్‌లకు నమస్కరించడం మర్చిపోయాను. నాన్న ఫోన్ చేస్తే దీని గురించి కచ్చితంగా 10 నిమిషాలు క్లాస్ పీకుతారు. అందుకే ముందే సారీ చెబుతున్నాను" అంటూ కెమెరా ముందు చేతులు జోడించి క్షమాపణ కోరాడు.ఈ అద్భుత ఇన్నింగ్స్ ఆడిన తర్వాత ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో వైభవ్ కండరాల నొప్పితో బాధపడ్డాడు. బంతిని ఆపే క్రమంలో ఒక్కసారిగా కాలి కండరం పట్టేయడంతో అతను మైదానాన్ని వీడాల్సి వచ్చింది. దీనిపై వైభవ్ స్పందిస్తూ.. "గత మ్యాచ్‌లో చీలమండకు దెబ్బ తగిలింది. దాని వల్ల కాలిపై ఒత్తిడి పడి హ్యామ్‌స్ట్రింగ్ గాయమైంది. ప్రస్తుతం ఫిజియోల పర్యవేక్షణలో ఉన్నాను. కోలుకుంటున్నాను.. వచ్చే మ్యాచ్ నాటికి కచ్చితంగా ఫిట్ అవుతాను" అని అభిమానులకు భరోసా



ఇచ్చాడు.చాలా చిన్న వయస్సులోనే ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై తన ముద్ర వేస్తున్న వైభవ్ సూర్యవంశీ మీద ప్రశంసల జల్లు కురుస్తోంది. బ్యాటింగ్‌లో దూకుడు, బయట వినయం కలగలిసిన ఈ కుర్రాడు భారత క్రికెట్ భవిష్యత్తు స్టార్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రహానే కూడా వైభవ్ ఆడిన ఇన్నింగ్స్‌ను కొనియాడారు. కేవలం బ్యాటింగ్ మాత్రమే కాకుండా మైదానంలో అతను చూపిస్తున్న క్రమశిక్షణ అందరికీ ఆదర్శమని పలువురు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

# లీటరుకు 35 కిలోమీటర్ల మైలేజ్ మారుతీ నుంచి అత్యంత చౌకైన 'హైబ్రిడ్' కారు.. ఇక పెట్రోల్ టెన్షన్ ఉండదు!


భారతీయ కార్ల మార్కెట్‌లో 'మైలేజ్' అనగానే అందరికీ గుర్తొచ్చే పేరు మారుతీ సుజుకి. ఇప్పుడు తన రికార్డును తనే తిరగరాసేందుకు మారుతీ సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు మనం చూసిన దానికంటే అత్యంత ఎక్కువ ఇంధన సామర్థ్యం కలిగిన కార్లను కంపెనీ తయారు చేస్తోంది. ముఖ్యంగా తన పాపులర్ మోడల్ 'బాలెనో' లో సరికొత్త హైబ్రిడ్ టెక్నాలజీని ప్రవేశపెట్టబోతోంది.ఏమిటీ 'సిరీస్ హైబ్రిడ్' టెక్నాలజీ?ప్రస్తుతం గ్రాండ్ విటారా వంటి కార్లలో మారుతీ టొయోటా కంపెనీకి చెందిన హైబ్రిడ్ టెక్నాలజీని వాడుతోంది. కానీ ఇప్పుడు మారుతీ స్వయంగా తన సొంత 'సిరీస్ హైబ్రిడ్' టెక్నాలజీని అభివృద్ధి చేస్తోంది. సాధారణ భాషలో చెప్పాలంటే.. ఇందులో ఇంజిన్ కేవలం ఒక 'జనరేటర్' లాగా పనిచేసి బ్యాటరీని ఛార్జ్ చేస్తుంది. ఆ బ్యాటరీ ద్వారా ఎలక్ట్రిక్ మోటార్ రన్ అయ్యి కారు చక్రాలు తిరుగుతాయి. దీనివల్ల మెకానికల్ లింకేజీ తక్కువగా ఉండి, మైలేజ్ అద్భుతంగా పెరుగుతుంది.ఇది కూడా చదవండి హైదరాబాద్‌లో బంగారం కొనాలా? తక్కువ ధరకే లభించే టాప్-3 ఏరియాలు ఇవే.. ఇక్కడ కొంటే భారీగా ఆదా!కేవలం వడ్డీతోనే రూ.18 లక్షల ఆదాయం.. కోటీశ్వరులను చేసే పథకం ఇది!బాలెనో హైబ్రిడ్: ఫీచర్లు, ప్రత్యేకతలుమైలేజ్: ప్రస్తుతం బాలెనో లీటరుకు 22-23 కి.మీ మైలేజీ




ఇస్తుండగా, కొత్త హైబ్రిడ్ వెర్షన్ 30 నుండి 35 కి.మీ పైగా మైలేజీ ఇచ్చే అవకాశం ఉంది.ఫీచర్లు: ఇందులో వైర్‌లెస్ ఛార్జింగ్, ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, 360-డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్‌ప్లే వంటి ఆధునిక ఫీచర్లు ఉంటాయి. అదనంగా ఫ్రంట్ సీట్ వెంటిలేషన్ కూడా వచ్చే అవకాశం ఉంది.ధర సామాన్యులకు అందుబాటులో ఉంటుందా?ప్రస్తుతం మార్కెట్లో ఉన్న స్ట్రాంగ్ హైబ్రిడ్ కార్ల ధరలు రూ.20 లక్షల నుండి మొదలవుతున్నాయి. కానీ మారుతీ తన సొంత టెక్నాలజీతో వీటిని సామాన్యులకు చేరువ చేయాలని చూస్తోంది. సాధారణ పెట్రోల్ కారు కంటే హైబ్రిడ్ వెర్షన్ ధర రూ.1 లక్ష వరకు ఎక్కువగా ఉండవచ్చని తెలుస్తోంది. అంచనా ప్రకారం బాలెనో హైబ్రిడ్ ధర రూ.8 లక్షల నుండి రూ.13 లక్షల (ఆన్-రోడ్) మధ్య ఉండే అవకాశం ఉంది.పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, మారుతీ మొదట 'ఫ్రాంక్స్' లో ఈ టెక్నాలజీని పరిచయం చేసి, ఆ తర్వాత 2027 మధ్యలో బాలెనో హైబ్రిడ్‌ను లాంచ్ చేసే ప్లాన్‌లో ఉంది. ప్రభుత్వ పన్ను నిబంధనలు కూడా అనుకూలిస్తే, భారత రోడ్లపై మారుతీ హైబ్రిడ్ కార్ల హవా మొదలవ్వడం ఖాయం.

# ఒక్కరు కాదు బాబోయ్.. ఏకంగా నలుగురు


లక్నో సూపర్ జెయింట్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన 38వ మ్యాచ్‌లో ఈ వివాదం చోటుచేసుకుంది. ఇన్నింగ్స్ 5వ ఓవర్‌లో రఘువంశీ పరుగు కోసం ప్రయత్నించి, సగం దూరం వెళ్ళాక తన భాగస్వామి నిరాకరించడంతో వెనక్కి తిరిగాడు. అయితే, తిరిగి క్రీజులోకి వచ్చే క్రమంలో అతను తన పరుగు దిశను మార్చుకున్నాడని, కావాలనే ఫీల్డర్ విసిరిన బంతికి అడ్డుగా వెళ్ళాడని మూడో అంపైర్ భావించారు. రఘువంశీ 9 పరుగుల వద్ద ఉండగా అంపైర్ అతన్ని అవుట్‌గా ప్రకటించారు. ఈ నిర్ణయంపై కోల్‌కతా శిబిరం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.ఐపీఎల్ చరిత్రలో గతంలో ఇలాగే అవుటైన ప్లేయర్లు వీళ్లే..1. యూసుఫ్ పఠాన్ (కోల్‌కతా నైట్ రైడర్స్ -- 2013): ఐపీఎల్ చరిత్రలో ఈ పద్ధతిలో అవుటైన మొదటి ఆటగాడు యూసుఫ్ పఠాన్. 2013లో పుణే వారియర్స్ ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో పఠాన్ అద్భుతంగా ఆడుతున్నాడు. అయితే, పరుగు తీసే క్రమంలో బౌలర్ బంతిని అందుకునే ప్రయత్నం చేయగా, పఠాన్ తన కాలితో బంతిని పక్కకు నెట్టాడు. ఇది క్షేత్రరక్షణను అడ్డుకోవడమేనని భావించిన అంపైర్లు అతన్ని అవుట్‌గా ప్రకటించారు. ఆ మ్యాచ్‌లో కోల్‌కతా 7 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.2. అమిత్ మిశ్రా (ఢిల్లీ క్యాపిటల్స్ -- 2019): 2019 ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగుతున్న ఈ




మ్యాచ్ చివరి ఓవర్‌లో అమిత్ మిశ్రా పరుగు కోసం ప్రయత్నిస్తూ పిచ్ మధ్యలో దిశ మార్చాడు. బౌలర్ ఖలీల్ అహ్మద్ విసిరిన బంతి వికెట్లకు తగలకుండా మిశ్రా అడ్డుగా వెళ్లడంతో అంపైర్లు అతనికి అవుట్ ఇచ్చారు. అయితే ఆ తర్వాత కీమో పాల్ ఫోర్ కొట్టి ఢిల్లీని గెలిపించాడు.3. రవీంద్ర జడేజా (చెన్నై సూపర్ కింగ్స్ -- 2024): గత ఏడాది రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఇదే రీతిలో అవుటయ్యాడు. రెండో పరుగు కోసం ప్రయత్నించి వెనక్కి తగ్గిన జడేజా, సంజూ శాంసన్ విసిరిన బంతికి అడ్డుగా పరుగెత్తాడు. జడేజా బంతిని చూస్తూనే తన దిశను మార్చుకున్నాడని థర్డ్ అంపైర్ నిర్ధారించి అవుట్ ఇచ్చారు. ఈ నిర్ణయం అప్పట్లో పెద్ద దుమారమే రేపింది.4. అంగ్‌క్రిష్ రఘువంశీ (కోల్‌కతా నైట్ రైడర్స్ -- 2026): తాజా వివాదంలో రఘువంశీ పేరు చేరింది. అయితే ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవ తున్నాయి. రఘువంశీ కేవలం క్రీజులోకి చేరడానికి మాత్రమే ప్రయత్నించాడని, పిచ్ దెబ్బతినకుండా ఉండేందుకే పక్కకు జరిగాడని అభిమానులు వాదిస్తున్నారు. కానీ అంపైర్లు మాత్రం నిబంధనలకే మొగ్గు చూపారు. క్రికెట్‌లో బ్యాటర్లు అవుట్ కావడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికీ, 'అబ్స్ట్రక్టింగ్ ద ఫీల్డ్' అనేది చాలా అరుదుగా కనిపిస్తుంది. ఆటగాళ్ల ఉద్దేశపూర్వక చర్యల వల్ల ఇలా జరుగుతుందని అంపైర్లు భావిస్తారు. ఐపీఎల్ వంటి భారీ వేదికపై ఇలాంటి నిర్ణయాలు మ్యాచ్ ఫలితాలను శాసించే అవకాశం ఉండటంతో, ఆటగాళ్లు పరుగు తీసే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

# బ్యాంక్ లోన్ కట్టలేకపోతున్నారా?

సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల. ఈ కల సాకారం కోసం చాలామంది హోమ్ లోన్ (గృహ రుణం) తీసుకుంటారు. అయితే ఉద్యోగం పోవడం, అనారోగ్యం లేదా ఇతర ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్నిసార్లు ఈఎంఐలు చెల్లించడం కష్టమవుతుంది. అటువంటి పరిస్థితిలో బ్యాంకులు ఎలా స్పందిస్తాయి? మనకున్న మార్గాలేంటి? పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి.1. ఈఎంఐలు ఆగిపోతే ఏం జరుగుతుంది?ఒకటి లేదా రెండు ఈఎంఐలు: ఒకటి రెండు నెలలు చెల్లించకపోతే బ్యాంకులు ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల ద్వారా రిమైండర్లు పంపిస్తాయి. కొంత జరిమానా (ప్రవఆశ్రీఎ) విధిస్తాయి.వరుసగా మూడు ఈఎంఐలు: మీరు వరుసగా మూడు నెలలు లోన్ కట్టకపోతే, బ్యాంకులు ఆ రుణాన్ని చీూా (చీశీఅ-ూవతీటశీతీఎఱఅస్త్ర ూంంవ్ -- నిరర్థక ఆస్తి)గా గుర్తిస్తాయి. ఇది ప్రమాదకర సంకేతం.
సిబిల్ స్కోర్: లోన్ కట్టకపోతే మీ సిబిల్ స్కోర్ దారుణంగా పడిపోతుంది. భవిష్యత్తులో మీకు మరెక్కడా అప్పు పుట్టదు.2. బ్యాంకు తీసుకునే చట్టపరమైన చర్యలు రుణం చెల్లించలేరని బ్యాంకు నిర్ధారణకు వస్తే సర్ఫేసీ చట్టం ప్రకారం చర్యలు చేపడుతుంది. బ్యాంకు మీకు 60 రోజుల గడువుతో చివరి నోటీసు పంపుతుంది. ఆ గడువులోగా బకాయిలు చెల్లించాలి.
ఆస్తి స్వాధీనం: నోటీసు కాల పరిమితి ముగిసిన తర్వాత కూడా స్పందించకపోతే, కోర్టుతో సంబంధం లేకుండానే బ్యాంకు మీ ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు కలిగి ఉంటుంది.
3. మీ ముందున్న మార్గాలు ఏమిటి?:
పరిస్థితి చేయి దాటకముందే మీరు ఈ క్రింది




పద్ధతులను అనుసరించవచ్చు. 60 రోజుల గడువు ఉన్నప్పుడే బ్యాంకు అధికారులను కలిసి మీ ఆర్థిక పరిస్థితిని వివరించండి. జరిమానాతో కొంత సమయం అడగవచ్చు లేదా లోన్ రీస్ట్రక్చరింగ్ (వాయిదాల పెంపు) గురించి మాట్లాడవచ్చు.స్వయంగా విక్రయించడం: బ్యాంకు వేలం వేసే వరకు వేచి చూడకండి. బ్యాంకు వేలంలో తక్కువ ధర వచ్చే అవకాశం ఉంటుంది. మీరే స్వయంగా ఇంటిని అమ్మి, బ్యాంకు అప్పు తీర్చి, మిగిలిన సొమ్మును మీరు ఉంచుకోవడం ఉత్తమం.ఏజెంట్ల తనిఖీ: రికవరీ ఏజెంట్లు మీ ఇంటికి వస్తే భయపడకండి. వారి ఐడి కార్డు మరియు బ్యాంకు అథరైజేషన్ లెటర్ చూపమని అడిగే హక్కు మీకు ఉంది.4. ఇల్లు వేలం వేస్తే పరిస్థితి ఏంటి?బ్యాంకు మీ ఇంటిని వేలం వేసినప్పుడు, వచ్చిన సొమ్ములో నుంచి మొదట వారి అప్పును (వడ్డీతో సహా) మినహాయించుకుంటుంది. ఒకవేళ అప్పు కంటే ఎక్కువ సొమ్ము మిగిలితే, ఆ మిగిలిన మొత్తాన్ని చట్టప్రకారం కే తిరిగి ఇచ్చేయాలి.ఈఎంఐలు: భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే.. మీ నెలవారీ ఆదాయంలో చూసుకోండి.డౌన్ పేమెంట్: ఇల్లు కొనేటప్పుడే కనీసం 30% నుండి 40% వరకు మీ సొంత డబ్బు (కట్టేలా ప్లాన్ చేయండి. దీనివల్ల లోన్ భారం తగ్గుతుంది.ఎమర్జెన్సీ ఫండ్: కనీసం 6 నెలల ఈఎంఐలకు సరిపడా డబ్బును ఎమర్జెన్సీ ఫండ్‌గా పక్కన పెట్టడం ఉత్తమం.ఇన్సూరెన్స్: హోమ్ లోన్‌తో పాటు తప్పనిసరిగా లోన్ ఇన్సూరెన్స్ లేదా టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కుటుంబం వీధిన పడకుండా ఉంటుంది.అప్పు తీర్చలేకపోవడం నేరం కాదు, అది ఒక ఆర్థిక ఇబ్బంది మాత్రమే. బ్యాంకుల నోటీసులకు భయపడి పారిపోకుండా, వారితో సంప్రదింపులు జరపడమే సరైన పరిష్కారం.

# మారనున్న ముంబై ఇండియన్స్ కెప్టెన్

భారతీయ లీగ్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా పేరుగాంచిన ముంబై ఇండియన్స్ ప్రస్తుత సీజన్‌లో లయను వెతుక్కునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్‌లలో కేవలం రెండు విజయాలు మాత్రమే నమోదు చేసి, ఐదు మ్యాచ్‌లలో ఓటమిని చవిచూసింది. ఈ పేలవ ప్రదర్శన జట్టు అభిమానులను, క్రికెట్ విశ్లేషకులను ఆందోళన కు గురిచేస్తోంది. పాయింట్ల పట్టికలో ఈ జట్టు ఎనిమిదో స్థానానికి పడిపోవడంతో, తదుపరి దశకు చేరుకోవడం ఇప్పుడు ఆ జట్టుకు పెను సవాలుగా మారింది.వాంఖడే ఓటమిపై కెప్టెన్సీ వివాదం.ముఖ్యంగా సొంత మైదానమైన వాంఖడే స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి పాలవ్వడం జట్టుపై ఒత్తిడిని మరింత పెంచింది. ఈ ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో హార్దిక్ పాండ్యా నాయకత్వంపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. గతంలో గుజరాత్ జట్టును విజేతగా నిలిపిన హార్దిక్, ముంబై జట్టును నడిపించడంలో విఫలమవుతున్నారని విమర్శకులు భావిస్తున్నారు. ఆశిష్ నెహ్రా వంటి దిగ్గజాల మార్గదర్శకత్వం లేకపోవడమే హార్దిక్ వైఫల్యానికి కారణమని కొందరు విశ్లేషిస్తున్నారు.జాంనగర్ పర్యటన వెనుక అసలు రహస్యం.చెన్నైతో మ్యాచ్ ముగిసిన వెంటనే ముంబై జట్టు సభ్యులందరూ అకస్మాత్తుగా గుజరాత్‌లోని



జాంనగర్‌కు వెళ్లారు. ఈ పర్యటనతో యాజమాన్యం ఏదైనా కఠిన నిర్ణయం తీసుకోబోతోందని, కెప్టెన్‌ను మార్చే అవకాశం ఉందనే ఊహాగానాలు షికారు చేశాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం ఈ పర్యటన కేవలం విశ్రాంతి కోసం మాత్రమేనని తెలుస్తోంది. తదుపరి మ్యాచ్‌కు ఐదు రోజుల సమయం ఉండటంతో, ఆటగాళ్ల మానసిక స్థితిని మెరుగుపరిచేందుకు, వారిని ఉత్తేజపరిచేందుకు ఈ విహారయాత్రను ఏర్పాటు చేసినట్లు స్పష్టమవుతోంది.స్పష్టతనిచ్చిన క్రీడా నిపుణులు..జట్టులో విభేదాలు ఉన్నాయని వస్తున్న వార్తలను ప్రముఖ క్రీడా జర్నలిస్టులు కొట్టిపారేశారు. జట్టులో వాతావరణం ప్రశాంతంగా ఉందని, నాయకత్వ మార్పు గురించి యాజమాన్యం ఎలాంటి ఆలోచన చేయడం లేదని వారు ధృవీకరిం చారు. హార్దిక్ పాండ్యా సారథ్యంపై నమ్మకం ఉందని, కేవలం ఆటగాళ్ల మధ్య సమన్వయాన్ని పెంచడంపైనే దృష్టి సారించినట్లు సమాచారం. రోహిత్ శర్మ కూడా పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని, తదుపరి మ్యాచ్ లో కీలక పాత్ర పోషిస్తారని వెల్లడించారు.

# పెట్రోల్ కష్టాలు.. మూతపడుతున్న బంకులు.





అంతర్జాతీయంగా ఇరాన్-అమెరికా మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో దాని ప్రభావం ఏపీలోని పెట్రోల్ బంకులపై స్పష్టంగా కనిపిస్తోంది. యుద్ధం వస్తే చమురు ధరలు పెరగడమే కాకుండా, సరఫరా నిలిచిపోతుందనే భయంతో ప్రజలు ఒక్కసారిగా బంకుల వద్ద బారులు తీరారు. భయంతో ముందస్తుగా కొనడం కారణంగా రాష్ట్రంలో ఇంధన కొరత ఏర్పడింది.
ఏపీలో ప్రస్తుత పరిస్థితి: గణాంకాలతో సహా..
ఏపీ రాష్ట్రంలో మొత్తం 4,510 పెట్రోల్ బంకులు ఉండగా, వాటిలో దాదాపు 421 బంకులు (సుమారు 10 శాతం) స్టాక్ లేక బోర్డులు తిప్పేయడం ఆందోళన కలిగిస్తోంది.
పెరిగిన డిమాండ్: సాధారణ రోజులతో పోలిస్తే పెట్రోల్, డీజిల్ వినియోగం ఒక్కసారిగా 50 శాతం పైగా పెరిగింది.అమ్మకాల వివరాలు: సాధారణంగా రోజుకు 6,330 కిలో లీటర్ల పెట్రోల్ అమ్ముడవుతుండగా, శనివారం అది 10,345 కిలో లీటర్లకు చేరింది.
డీజిల్ విక్రయాలు కూడా 9,048 కిలో లీటర్ల నుండి ఏకంగా 14,156 కిలో లీటర్లకు పెరిగాయి.సరఫరా గతంలో కంటే 10 శాతం పెంచినప్పటికీ, వినియోగదారులు ట్యాంక్ ఫుల్ చేయించుకోవడమే కాకుండా అదనపు నిల్వలకు ప్రయత్నిస్తుండటంతో బంకుల్లో నిల్వలు త్వరగా నిండుకుంటున్నాయి.
సీఎం చంద్రబాబు సమీక్ష -- కీలక ఆదేశాలు
రాష్ట్రంలో నెలకొన్న ఈ అసాధారణ పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అధికారుల నుంచి క్షేత్రస్థాయి నివేదికలను కోరారుఆక్వా రంగానికి ఇబ్బందులు: ఆక్వా రైతులు డ్రమ్‌లలో డీజిల్ కొనుగోలు చేస్తారని, ప్రస్తుతం వారికి సరఫరా చేయడంలో సమస్యలు వస్తున్నాయని సీఎం దృష్టికి వచ్చింది. దీనిపై కలెక్టర్లు, ఫిషరీష్ శాఖ అధికారులు వెంటనే చర్చించి పరిష్కారం చూపాలని ఆదేశించారు.భయాలను తగ్గించే చర్యలు: ఇంధన సరఫరాపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, రద్దీని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తీసుకున్న చర్యలు, ప్రస్తుత పురోగతిపై సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.
ఆందోళన అవసరమా?యుద్ధ భయాలు అంతర్జాతీయ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం, చమురు కంపెనీలు సరఫరాను క్రమబద్ధీకరించే ప్రయత్నంలో ఉన్నాయి. ప్రజలు అనవసరంగా భయపడి నిల్వలు పెంచుకోవడం వల్ల నిజమైన అవసరం ఉన్నవారికి ఇంధనం దొరకని పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి, సంయమనం పాటించడం ఉత్తమం.



# ఫ్యాషన్ ప్రపంచంలో కియారా ప్రయోగం.

కియారా ధరించిన ఒక లెదర్ కోర్సెట్ డ్రెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వేసవిలో లెదర్ దుస్తులు ధరించడం అంటే సాహసమనే చెప్పాలి, కానీ కియారా దానిని ఎంతో సులువుగా, స్టైలిష్‌గా ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ డ్రెస్ లో ఆమె ఎంతో గంభీరంగా కనిపిస్తూనే, తన అందంతో కట్టిపడేస్తోంది. ఎక్కడా అతిగా అనిపించకుండా, కేవలం ఆకృతితోనే మాట్లాడేలా ఈ దుస్తులను రూపొందించారు.వేసవిలో లెదర్..మనం లెదర్ దుస్తులను చూడగానే అవి ఎంతో వేడిగా ఉంటాయని భావిస్తాం. కానీ కియారా ఎంచుకున్న యాంటీడోట్ స్పేస్ లెదర్ కోర్సెట్ వేసవికి తగ్గట్టుగా రూపొందించబడింది. ఇది శరీరాన్ని చక్కగా హత్తుకుంటూనే, ఎక్కడా బరువుగా అనిపించదు. దీనికి ఉన్న హార్ట్ ఆకృతిలోని మెడ భాగం ఆ లెదర్ ఇచ్చే కఠినమైన రూపాన్ని కొంత మెత్తబరిచి, అందంగా చూపిస్తోంది. ఈ కోర్సెట్ కింద ఆమె ధరించిన పల్చని లేస్ స్కర్ట్ ఈ లుక్ కి అసలైన ఆకర్షణ. ఆ స్కర్ట్ లో ఉన్న పూల డిజైన్ మరియు పల్చటి స్వభావం వల్ల గాలి ఆడేందుకు వీలుంటుంది, తద్వారా వేడి తగలకుండా ఉంటుంది. ఇది ఒక తెలివైన ఫ్యాషన్ నిర్ణయం అని చెప్పవచ్చు.సాధారణంగా ఇలాంటి దుస్తులకు ఎక్కువ అలంకరణ అవసరం లేదు. కియారా కూడా అదే సూత్రాన్ని పాటించింది. మెడలో కొన్ని బంగారు గొలుసులను పొరలు పొరలుగా ధరించి, తన అందాన్ని మరింత పెంచుకుంది. జుట్టును వదులుగా వదిలేసి, సహజమైన మేకప్ తో ఎంతో తాజాగా కనిపిస్తోంది. లెదర్, లేస్ వంటి భిన్నమైన పదార్థాలను కలపడం వల్ల ఈ అవుట్‌ఫిట్ ఎంతో కొత్తగా అనిపిస్తోంది.ఫ్యాషన్ చిట్కాలుకియారా అద్వానీ కేవలం ఆధునిక దుస్తులకే పరిమితం కాకుండా, భారతీయ సాంప్రదాయ దుస్తులను కూడా అంతే అద్భుతంగా ధరిస్తుంది. చీరలకు ఆధునిక బ్లౌజులు లేదా కోర్సెట్ టాప్స్ జత చేయడం ఆమె ప్రత్యేకత. ఇది పెళ్లిళ్లు లేదా ఇతర వేడుకలకు ఎంతో అనువైన లుక్ ఇస్తుంది. ఇక వేసవిలో లెదర్ వాడాలనుకునే వారికి ఆమె కొన్ని చిట్కాలను అందిస్తోంది. పల్చని, మెత్తని లెదర్ ను ఎంచుకోవడం, దానిని కాటన్ లేదా షిఫాన్ వంటి గాలి ఆడే బట్టలతో కలిపి ధరించడం వల్ల వేసవిలోనూ లెదర్ ఫ్యాషన్ ను ఆస్వాదించవచ్చు.అలాగే లెదర్ దుస్తులు ధరించినప్పుడు అలంకరణ తక్కువగా ఉంటేనే ఆ దుస్తులకు సరైన గుర్తింపు లభిస్తుంది. నలుపు రంగు మాత్రమే కాకుండా బ్రౌన్ లేదా ఇతర రంగులను కూడా ప్రయత్నించవచ్చు. కియారా తన ప్రతి అడుగులోనూ ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తూ, వయసుతో లేదా కాలంతో సంబంధం లేకుండా తనదైన ముద్ర వేస్తోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్ నేటి తరం యువతులకు ఎంతో స్ఫూర్తినిస్తుంది. వేసవిలో కూడా లెదర్ ధరించి మెరిసిపోవచ్చని ఆమె నిరూపించింది. సరైన అవగాహన, స్టైలింగ్ ఉంటే ఏ రకమైన దుస్తులనైనా మనం ఎంతో హుందాగా ధరించవచ్చని కియారా అద్వానీ మరోసారి చాటి చెప్పింది.

# ఆ స్పోర్ట్స్‌లో తోపు.. నేషనల్ లెవల్‌లో ఆడింది



సినిమా ఇండస్ట్రీలోకి రాక ముందు చాలా మంది రకరకాల పనులు చేశారు. కొంతమంది ఉద్యోగం చేశారు. మరికొంతమంది బిజినెస్ లు చేశారు. అలాగే మరికొంతమంది మంది స్పోర్ట్స్ నుంచి కూడా సినిమాల్లోకి వచ్చారు. సుదీర్ బాబు బ్యాట్మెంట్ లో తోపు, అలాగే శ్రీవిష్ణు క్రికెట్ లో మంచి ప్లేయర్.. ఇప్పుడు సినిమాల్లో చేస్తున్నారు. అలాగే ఈ హీరోయిన్ కూడా స్పోర్ట్స్ లో తోపు.. కానీ ఇప్పుడు హీరోయిన్ గా ఇండస్ట్రీని దున్నేస్తుంది. చిన్న తనం నుంచి గోల్ఫ్ లో ఆమె మంచి క్రీడాకారిణి జూనియర్ నేషనల్ లెవల్ పోటీల్లో కూడా పాల్గొందట ఈ అందాల భామ. అయితే గోల్ఫ్ లో మంచి ఫ్యూచర్ ఉన్నప్పటికీ సినిమాల్లోకి రావాలని దాన్ని పక్కన పెట్టేశా అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరు అని అనుకుంటున్నారు. ఆమె మరెవరో కాదు స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో రకుల్ ప్రీత్ తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది.

చిన్న తనం నుంచి గోల్ఫ్ లో ఆమె మంచి క్రీడాకారిణి జూనియర్ నేషనల్ లెవల్ పోటీల్లో కూడా పాల్గొందట ఈ అందాల భామ. అయితే గోల్ఫ్ లో మంచి ఫ్యూచర్ ఉన్నప్పటికీ సినిమాల్లోకి రావాలని దాన్ని పక్కన పెట్టేశా అని తెలిపింది. ఇంతకూ ఆమె ఎవరు అని అనుకుంటున్నారు. ఆమె మరెవరో కాదు స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగులో రకుల్ ప్రీత్ తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది.

వరుస సినిమాలతో స్టార్ డమ్ తెచ్చుకుంది. ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి హిట్స్ అందుకుంది. కెరీర్ పీక్ లో ఉండగానే బాలీవుడ్ వైపు అడుగులేసింది. అక్కడ పలు సినిమాల్లో మెరిసింది. ఆతర్వాత పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. కాగా పెళ్లి తర్వాత సినిమాల స్పీడ్ తగ్గించింది. తెలుగులో రకుల్ ప్రీత్ సింగ్ కనిపించి చాలా కాలం అయ్యింది. అంతే కాదు వరుసగా ఈ అమ్మడు నటించిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఆఫర్స్ కూడా తగ్గుతూ వచ్చాయి.వరుస సినిమాలతో స్టార్ డమ్ తెచ్చుకుంది. ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి హిట్స్ అందుకుంది. కెరీర్ పీక్ లో ఉండగానే బాలీవుడ్ వైపు అడుగులేసింది. అక్కడ పలు సినిమాల్లో మెరిసింది. ఆతర్వాత పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. కాగా పెళ్లి తర్వాత సినిమాల స్పీడ్ తగ్గించింది. తెలుగులో రకుల్ ప్రీత్ సింగ్ కనిపించి చాలా కాలం అయ్యింది. అంతే కాదు వరుసగా ఈ అమ్మడు నటించిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఆఫర్స్ కూడా తగ్గుతూ వచ్చాయి.ఇదిలా ఉంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. మాది ఆర్మీ బ్యాగౌండ్ ఫ్యామిలీ.. చిన్నప్పుడు పెద్దగా సినిమాలు చూసేదాన్ని కాదు. ఎక్కువగా హిందీలోనే సినిమాలు చూసేదాన్ని.. కెరీర్ బిగినింగ్ లో కూడా హిందీ సినిమాలే చేస్తాను అని చెప్పేదాన్ని.. ఆతర్వాత నిర్మాతలు మా నాన్నతో మాట్లాడి మంచి హీరోయిన్ అవుతుంది. లక్షల్లో రెమ్యునరేషన్ తీసుకోవచ్చు అని చెప్పారు.ఆ డబ్బుతో కారు కొనాలి అనిపించింది అని సరదాగా చెప్పుకొచ్చింది రకుల్. ఇదిలా ఉంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. మాది ఆర్మీ బ్యాగౌండ్ ఫ్యామిలీ..






# పెద్ది స్పెషల్ సాంగ్ పై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్ బుచ్చిబాబు

టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ మూవీ అంటే ఠక్కున గుర్తొచ్చే సినిమా పెద్ది. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే చాలా కాలంగా వాయిదా పడుతూ వస్తున్న 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలవుతుందని గతంలోనే ప్రకటించినప్పటికీ, కచ్చితమైన తేదీపై సందిగ్ధత నెలకొంది. తాజాగా ధనుష్ నటించిన 'కర' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న దర్శకుడు బుచ్చిబాబు, 'పెద్ది' సినిమాను జూన్ 25, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. దీంతో మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ మూవీలో స్పెషల్ సాంగ్ షూటింగ్ జరుగుతుందని చెప్పాడు. ఈ ప్రకటనలతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.ఒక పల్లెటూరి క్రీడల నేపథ్యంలో (ఎఅశ్రీశ్రీఘస్త్రవ రాజూశీతీం దీుఎఎంతీశీజూ) ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో కనిపించబోతుండగా, జగపతిబాబు వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ఒక క్రేజీ స్పెషల్ సాంగ్ చిత్రీకరణ జరుగుతుందని, దానిపై కూడా త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని బుచ్చిబాబు తెలిపారు.'ఉప్పెన' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న సినిమా కావడం, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరో కావడంతో 'పెద్ది'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల తేదీ ఖరారు కావడంతో ఇక సినిమా ప్రమోషన్ల జోరు పెరగనుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ధనుష్ నటిస్తున్న కర చిత్రాన్ని తెలుగు, తమిళంలో ఏకకాలంలో రిలీజ్ చేయనున్నారు. ఈనెల 30న ఈ చిత్రం అడియన్స్ ముందుకు రానుంది.

# అల్లు అర్జున్ డ్రాయింగ్ సూపర్ వేస్తాడు.

మారుతి యానిమేషన్ నుంచి సినీ పరిశ్రమలోకి వచ్చిన తీరు, ఆయన జీవిత ప్రయాణం పలు ఆసక్తికర మలుపులతో నిండి ఉంది. 2డి యానిమేషన్ చేస్తుండగా ఆయనకు అల్లు అరవింద్ కుటుంబంతో పరిచయం ఏర్పడింది. అల్లు అరవింద్ ఆహ్వానం మేరకు అల్లు అర్జున్, బన్నీకి డ్రాయింగ్ నేర్పడానికి వెళ్లారు. అల్లు అర్జున్ డ్రాయింగ్‌ను చాలా బాగా వేస్తాడని, యానిమేషన్‌పై కూడా అతనికి ఆసక్తి ఉందని మారుతి వెల్లడించారు. ఒక సంవత్సరం పాటు ఎంతో నిబద్ధతతో డ్రాయింగ్ నేర్చుకున్న అల్లు అర్జున్, వ్యాన్‌కోర్ యూనివర్శిటీలో యానిమేషన్ కోర్సులో చేరాలని కూడా భావించాడని మారుతి తెలిపారు.అల్లు అరవింద్ స్వయంగా మారుతిని కూడా స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చారని పేర్కొన్నారు. అయితే, అల్లు అర్జున్ తరువాత సినిమా రంగం వైపు మళ్లారు. ఈ క్రమంలో మారుతికి దర్శకత్వం పట్ల ఆసక్తి కలిగింది. తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాలనుకుంటున్నట్లు అల్లు అరవింద్‌ను సంప్రదించారు. అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ వద్దకు కూడా పంపించారని, కానీ అంతకుముందు ఒక ముఖ్యమైన సలహా ఇచ్చారని మారుతి గుర్తు చేసుకున్నారు. ఇండస్ట్రీలో వందల మంది కో-డైరెక్టర్లు, అసోసియేట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఉంటారని అన్నారు.అల్లు అరవింద్ స్వయంగా మారుతిని కూడా స్పాన్సర్ చేయడానికి ముందుకొచ్చారని పేర్కొన్నారు. అయితే, అల్లు అర్జున్ తరువాత సినిమా రంగం వైపు మళ్లారు. ఈ క్రమంలో మారుతికి దర్శకత్వం పట్ల ఆసక్తి కలిగింది. తాను అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాలనుకుంటున్నట్లు అల్లు అరవింద్‌ను సంప్రదించారు. అల్లు అరవింద్ పవన్ కళ్యాణ్ వద్దకు కూడా పంపించారని, కానీ అంతకుముందు ఒక ముఖ్యమైన సలహా ఇచ్చారని మారుతి గుర్తు చేసుకున్నారు. ఇండస్ట్రీలో వందల మంది కో-డైరెక్టర్లు, అసోసియేట్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఉంటారని అన్నారు.ప్రతి సంవత్సరం వందలాది సినిమాలు వస్తుంటే అందులో విజయవంతమయ్యే దర్శకులు ఒకరో, ఇద్దరో ఉంటారని అల్లు అరవింద్ వివరించారు. ఆ ఒకరిద్దరిలో నువ్వు ఉంటావన్న నమ్మకం ఉంటేనే దర్శకత్వంలోకి వెళ్ళు అని చెప్పిన మాట తన జీవితాన్ని ప్రభావితం చేసిందని మారుతి అన్నారు. తన జీవితంలో అదృష్టం కన్నా కష్టమే ఎప్పుడూ తోడుగా ఉందని, కష్టపడినప్పుడే విజయం, గుర్తింపు లభిస్తాయని మారుతి తన దృక్పథాన్ని పంచుకున్నారు. రాజమౌళి, చిరంజీవి వంటి కష్టపడి పైకి వచ్చిన లెజెండరీ వ్యక్తులను ఉదాహరణగా పేర్కొన్నారు. కలలు కనడం సులభమే కానీ, వాటిని నిజం చేసుకోవడానికి 18 గంటలు కష్టపడటం ముఖ్యమని చెప్పారు.



# వేదం, మిరపకాయ్ సినిమాల్లో నటించిన దీక్షా సేత్ గుర్తుందా



పుట్టింది ఢిల్లీలో అయినా, పెరిగింది మాత్రం భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో. ఒకప్పుడు 'వేదం' వంటి సినిమాలతో యూత్ కలల రాజకుమారిగా వెలిగిన ఆ సుందరి ప్రయాణం ఇప్పుడు ఒక కొత్త మలుపు తీసుకుంది. ఆమె ఒకప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోయిన్. 'స్టైలిష్ స్టార్' సరసన ఒక వినూత్నమైన పాత్రలో కనిపించి మెప్పించింది. సముద్ర గర్భంలో దాగి ఉన్న ప్రాచీన ఓడల శకలాలను, చరిత్రను వెలికితీసే 'మెరైన్ ఆర్కియాలజిస్ట్' అవ్వాలని కలలు కనింది. కానీ విధి మరోలా తలచింది. ఒక కాలేజ్ ఈవెంట్ లో ఆమెను చూసిన ఒక స్కౌట్, ఆమె జీవిత గమనాన్నే మార్చేశారు. అలా వెండితెరపై 'పూజ'గా మన ముందుకు వచ్చిన ఆ అందాల నటి మరెవరో కాదు.. దీక్షా సేత్.1990 ఫిబ్రవరి 14న ఢిల్లీలో జన్మించిన దీక్షా సేత్ బాల్యం అంతా ప్రయాణాలతోనే గడిచింది. ఆమె తండ్రి ఐటీసీ లిమిటెడ్ లో పనిచేయడం వల్ల ఆయనకు తరచుగా బదిలీలు అయ్యేవి. ఫలితంగా ముంబై, చెన్నై, కోల్‌కతా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ ఇలా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆమె నివసించింది. కేవలం ఇండియాలోనే కాదు, కొన్నాళ్లు నేపాల్‌లోని ఖాట్మండులో కూడా ఉంది. ఈ భిన్నమైన వాతావరణాల్లో పెరగడం వల్ల ఆమెకు విభిన్న సంస్కృతులపై అవగాహన పెరిగింది.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888